ఈనాడు ఆదిలాబాద్


ఆదివారం 7 జనవరి 2018 16 పేజీలు

రోజువారీగా అర్జీల పరిశీలన!

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే



ప్రజావాణి విభాగానికే కాకుండా మిగిలిన రోజుల్లో తన వద్దకు, కార్యాలయానికి వచ్చే అర్జీల పరిష్కారంపై పాలనాధికారిణి దివ్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జిల్లా పాలన వ్యవహారాల్లో తనదైన ముద్ర వేసే దిశగా అడుగులు వేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తొలిరోజునే పాలనాప్రాంగణ ఉద్యోగులతో సమావేశమైన ఆమె కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీని స్కానింగ్ చేసి ప్రత్యేక రిజిస్టరులో నమోదు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రారంభమైన వైనంపై 'న్యూస్‌టుడే' కథనం.



పాలనాధికారిణి అర్జీపై ఇలా ఆదేశాలిచ్చిన వెంటనే స్కానింగ్ చేసి ఆయాశాఖలకు పంపిస్తారు.

- **చర్యలకు వెంటనే ఆదేశాలు**
- **ఇతర శాఖలకు ఆన్‌లైన్‌లో చేరవేత**
- **పాలనాధికారిణి ప్రత్యేక ముద్ర**

జిల్లా సచివాలయంగా పేర్కొనే పాలనాప్రాంగణానికి నిత్యం ఎంతోమంది తమ సమస్యలతో వస్తూ పోతుంటారు. పాలనాధికారిణి ఉంటే ఆమెకే వినతిపత్రాలు నేరుగా ఇస్తుంటారు. అందుబాటులో లేనపుడు కూడా ఆ అర్జీలను ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఇన్‌వార్డ్-అవుట్‌వార్డ్ విభాగం ఉంటుంది. అయితే ఆ విభాగానికి ఇదివరకు అంతగా ప్రాధాన్యం ఉండేది కాదు. పాలనాధికారిణి దివ్య ఈ విభాగమే కీలకమైనదిగా భావిస్తూ.. అందు కనుగుణమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. పాలనాధికారిణి ఆదేశాలతో అధికారులు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. తొలుత ఎవరైనా పాలనాధికారిణి పేర అర్జీని అందజేస్తే.. ఆ అర్జీని ప్రత్యేక రిజిస్టరులో నమోదు చేస్తారు. ఆతర్వాత ఆ అర్జీని **(మిగతా 7లో)**

ఈ విభాగం తెరిపిస్తే..బాగు




★ ఈ చిత్రంలో మూసి ఉన్న ఈ విభాగాన్ని గతంలో పనిచేసిన పాలనాధికారి అహ్మద్‌బాబు ప్రారంభించారు. వచ్చిన వారు అర్జీని ప్రధాన ద్వారం వద్దనే ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఇచ్చిన అర్జీని ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసి రశీదు ఇచ్చేవారు. సమస్య పరిష్కారంపైన చరవాణికి సంక్షిప్త సందేశం చేరవేసేవారు. ఆయన బదిలీ తర్వాత ఈ విభాగం మూసివేశారు. ప్రధానంగా వృద్ధులు, దివ్యాంగులకు మెట్లు ఎక్కడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదే మూసిఉన్న విభాగాన్ని మళ్లీ తెరిపించగలిగితే ఇక్కడే అర్జీలను అందించవచ్చు. ఆ దిశగా చర్యలు తీసుకుంటే అర్జీదారులకు మరింత వెసులుబాటు కలుగుతుంది.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ .... వివరాలు లోపలి పేజీలో

బాబోయ్... బాంబ్ సైక్లోన్! 14లో

ఇక అన్నదాతకు పెట్టుబడి సాయం

- **జిల్లాకు రూ.409.73 కోట్లు**
- **మేలోనే నగదు అందజేత**
- **పథకం అమలుకు చర్యలు**



ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే

జిల్లాలో ఇటీవల నిర్వహించిన భూప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా 5.12 లక్షల ఎకరాలు ఉన్నట్లు తేలింది. పంట సాగులో పెట్టుబడిదే ప్రధాన సమస్య. సాగు అవసరాల మేరకు బ్యాంకులు సకాలంలో రుణాలు అందించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో అసలు, వడ్డీల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. బ్యాంకులు అందించే పంట రుణాలతో సంబంధం లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం (ఇన్వెస్ట్‌మెంట్ సపోర్ట్ స్కీం)ను అమలు చేసేందుకు నిర్ణయించారు. ఇందు కోసం ప్రారంభంలో రైతు సమగ్ర సర్వేను చేపట్టారు. సర్వేకు, రెవెన్యూ రికార్డుల లెక్కలకు భారీ తేడాలు రావడంతో పథకం అమలులో అక్రమాలు జరిగే అవకాశముందని భావించిన ప్రభుత్వం తిరిగి భూప్రక్షాళన చేపట్టింది. ఇది తుది దశకు చేరుకోవడం, రైతులు, సాగుభూముల లెక్క తేలడంతో ఈ ఏడాది మే15 నాటికి మొదటి విడత ఎకరానికి రూ4వేల పెట్టుబడిని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

లబ్ధి పొందనున్న రైతులు 1.29 లక్షలు

పంటల సాగుతో సంబంధం లేకుండా వానకాలం పంటకు ఎకరానికి రూ.4వేలు, యాసంగిలో రూ.4 వేల చొప్పున ప్రభుత్వం రైతులకు ఇస్తే జిల్లాకు రూ.409.73 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఈ పథకం వల్ల జిల్లాలోని 1.29 లక్షల మంది రైతులు లబ్ధి పొందే వీలుంది. జిల్లాలో ఎక్కువ మంది సన్నచిన్నకారు రైతులు ఉన్నారు. ప్రధానంగా సాగు చేసే పత్తి పంటకు విత్తనం నుంచి మొదలు పంట చేతికి వచ్చే వరకు పెట్టుబడి అవసరం ఉంటుంది. బ్యాంకులు ఇచ్చే అరకొర రుణం సరిపోకపోవడం, అవి సకాలంలో అందకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదునుగా లెక్కకు మించి వడ్డీలతో రైతులను దళారులు దోచుకుంటున్నారు. వానకాలం పంట కంటే **(మిగతా 7లో)**

జిల్లాలో సాగు విస్తీర్ణం:	5,12,167 ఎకరాలు
లబ్ధి పొందనున్న రైతులు:	1,29,326 లక్షలు
పెట్టుబడి సాయం:	ఎకరానికి రూ. 8 వేలు
జిల్లాకు అందనున్న సాయం అంచనా:	రూ. 409.73 కోట్లు
రైతు సమన్వయ సమితులు:	507
సభ్యులు:	7,498

నిఘా నిర్వీర్యం..



- **వసూళ్ల కేంద్రాలుగా అటవీ చెక్‌పోస్టులు**
- **వాహనాన్ని బట్టి ధర**



ఈనాడు-ఆదిలాబాద్

అక్రమంగా తరలిపోతున్న అటవీసంపద, అడవి జంతువుల కళేబరాలు, మాంసం రవాణను అడ్డుకోవడానికి ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలు (చెక్‌పోస్టులు) వసూళ్లకు అడ్డాగా మారాయి. వాహనాలను సక్రమంగా తనిఖీ చేయకుండానే మామూళ్లు తీసుకుని వదిలేస్తున్నారు. జన్నారం మండలం తపాల్‌పూర్ వద్ద అధికారిక వసూళ్లకు తెరలేపారు. అడవులను కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటైన చెక్‌పోస్టులు.. టోల్ ప్లాజాలుగా మారిపోయాయి. ఇదే అదునుగా భావించి ఇక్కడి అధికారులు, సిబ్బంది బలహీనతలనే ఆసరాగా చేసుకుని ఆదిలాబాద్ అడవుల నుంచి కలప భారీగా తరలిపోతోంది.

అడవులను కాపాడుతూ అక్రమ కలప దందాను నిరోధించడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వాహనాల్లో కలప అక్రమంగా రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేయాలి. నిబంధనలను ప్రకారం కొనుగోలు చేసిన కలపను సైతం చెక్‌పోస్టుల్లో తనిఖీ తరువాతనే ముందుకు వెళుతుంది. అయితే అటవీచెక్‌పోస్టుల ఏర్పాటు తీరును పరిశీలిస్తే నామమాత్రంగానే ఉంది. తాత్కాలిక షెడ్లు, విద్యుత్ సమస్య, సిబ్బంది **(మిగతా 7లో)**

పులి చర్మం మాయంపై దర్యాప్తు జరుపుతున్నాం

డీఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్ నాయక్



మాట్లాడుతున్న డీఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్ నాయక్

బెజ్జూరు, న్యూస్‌టుడే : బెజ్జూరు రేంజిలో మాయమైన పులి చర్మంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు డీఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్‌నాయక్ అన్నారు. అటవీ శాఖ క్వార్టర్‌లో పులిచర్మం భద్రపరిచిన గదిని శనివారం డీఎఫ్ఓ పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాధ్యులను వదిలిపెట్టమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసుల సహకారంతో పట్టుకుంటామన్నారు. సిబ్బందిని ప్రశ్నిస్తున్నామని చెప్పారు. అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని అన్నారు. పులిచర్మం మాయం విషయంలో జిల్లా ఎస్పీకి సమాచారం అందించామన్నారు. ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ నర్సింహారెడ్డి, బెజ్జూరు రేంజి అధికారి రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

రెండు నిమిషాల్లో బస్సు ఎక్కేవాడు..

లారీ రూపంలో వెంటాడిన మృత్యువు ✷ దేవులగూడ యువకుడి దుర్మరణం


ఆజ్మీర సాయికృష్ణ(దాచిన చిత్రం)


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

రెబ్బెన, న్యూస్‌టుడే: మరో రెండు నిమిషాలు అయితే బస్సు ఎక్కి వెళ్లేవాడు. అంతలోనే లారీ మృత్యు రూపంలో ఆ యువకున్ని కబళించింది. దేవులగూడ గ్రామానికి చెందిన ఆజ్మీర సాయి కృష్ణ(18) కానరాని లోకానికి వెళ్లాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. రెబ్బెన ఏఎస్ఐ ఎం.మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దేవులగూడ గ్రామానికి చెందిన సాయికృష్ణ మంచిర్యాలలో ఎంఎల్‌టీ కోర్సులో భాగంగా అపెరెంటిషిప్ చేస్తున్నాడు. రోజు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై తన మామ దుకాణం వద్దకు వచ్చి అక్కడే వాహనాన్ని పెట్టి బస్సు ఎక్కి మంచిర్యాలకు వెళ్తుంటాడు. శనివారం ఉదయం కూడా ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా తన మామ వినయ్ దుకాణానికి బయలు దేరాడు. మరో నిమిషం అయితే చేరుకునే తరుణంలోనే బెల్లంపల్లి వైపు నుంచి వచ్చే లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో సాయికృష్ణ లారీ టైర్ కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. మేన మామ వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. కాగా తన కొడుకు మంచిగా చదువుకొని ఉద్యోగం చేస్తాడని అనుకున్న తరుణంలో కానరాని లోకాలకు వెళ్లిపోయాడని తల్లిదండ్రులు తుకారాం, అనసూర్య రోదనలు మిన్నంటాయి. ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నామని, ఇంటి నుంచి వెళ్లిన రెండు నిమిషాల్లోనే తిరిగిరాని లోకాలకు వెళ్లాడని మృతదేహంపై పడి రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

కంచె చేను మేసింది..

- ★ ఆశ్రమ పాఠశాలలో సరకుల తరలింపును అడ్డుకున్న విద్యార్థులు
- ★ అర్ధరాత్రి పోలీసులకు ఫిర్యాదు.. సరకులు సీజ్
- ★ విచారణ చేపట్టిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి
- ★ వార్డెన్, వాచ్‌మెన్ సస్పెన్షన్.. ఇద్దరు తాత్కాలిక సిబ్బంది తొలగింపు


బాధ్యులపై డీటీడీఓకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థులు

కౌటాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని మొగడ్‌ధగడ్ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి అక్రమంగా సరకులు తరలిస్తున్న వార్డెన్, సిబ్బందిని విద్యార్థులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై రాత్రి ఏఎస్ఐ హన్మాండ్లు వసతి గృహానికి చేరుకుని సరకులను సీజ్ చేశారు. శనివారం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణానాయక్ ఆశ్రమ పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ విషయంపై విద్యార్థులు డీటీడీఓ కృష్ణానాయక్‌కు జరిగిన విషయాన్ని తెలియజేశారు. రాత్రి 11 గంటల సమయంలో వసతి గృహంలోని స్టోర్‌రూం నుంచి ఒక క్వింటాల్ కంది పప్పు, 50 కిలోల పెసర పప్పు, 60 కిలోల సెనగపప్పుతో పాటు 2 కాటన్ల మంచి నూనెను వార్డెన్ నాందేవ్, తాత్కాలిక సిబ్బందితో బయటికి తరలించే ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో వార్డెన్, తాత్కాలిక సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తరలింపునకు యత్నించిన సరకులను ఆయన పరిశీలించారు. వసతి గృహంలోని సామగ్రిని ఎలా తరలిస్తున్నారని ఆరా తీశారు. విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు జరుగుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డెన్ నాందేవ్ సహా సిబ్బంది సరకులు తరలింపు ఇది తొలిసారి కాదని అనేక సార్లు ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, వార్డెన్ నాందేవ్‌లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పట్టుబట్టడంతో వారి నుంచి లిఖితపూర్వకంగా ఫిర్యాదును తీసుకున్న జిల్లా సంక్షేమ అధికారి తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో ఏఎస్ఐ హన్మాండ్లు ఏటీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఐటీడీఏ డైరెక్టర్ కుమురం మాంతయ్య, సర్పంచి ఉర్వత్ జీజాబాయి, ఎంపీటీసీ కన్నాకె శీల తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిపై చర్యలు

వసతి గృహం నుంచి అర్ధరాత్రి సరకులు తరలిస్తూ పట్టుబడ్డ మొగడ్‌ధగడ్ ఆశ్రమ పాఠశాల వార్డెన్, సహా ఇద్దరు తాత్కాలిక సిబ్బందిపై జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కృష్ణానాయక్ చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన పిర్యాదుతో విచారణ చేపట్టి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలిగినా పట్టించుకోని ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనకు ప్రధాన కారకులైన వార్డెన్ నాందేవ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వివరించారు. సరకుల తరలింపునకు సహకరిస్తున్న తాత్కాలిక సిబ్బంది సంతోష్, సంజీవ్‌లను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన నైట్ వాచ్‌మెన్ శంకర్‌ను సస్పెండ్ చేసినట్లు ఆయన వివరించారు.

హోరాహోరీగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

తుదిపోరులో అఫ్తాబ్ ఆదిలాబాద్, నిజామాబాద్ ఎలెవన్

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: సిరి స్పోర్ట్స్ కన్వెన్షన్(గోపి), తెలంగాణ క్రికెట్ సంఘం(టీసీఏ) సంయుక్త ఆధ్వర్యంలో గత పక్షం రోజులుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం సెమీస్‌లో అఫ్తాబ్ ఆదిలాబాద్, నిజామాబాద్ ఎలెవన్ జట్లు గెలిచి తుదిపోరుకు సిద్ధమయ్యాయి. ఉదయం జరిగిన మొదటి సెమీస్‌లో అఫ్తాబ్ ఆదిలాబాద్, నాందేడ్ జింఖాన జట్లు తలపడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన అఫ్తాబ్ ఆదిలాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. జట్టుకు చెందిన మసూద్ 65 పరుగులు చేసి రాణించారు. లక్ష్యఛేదనకు దిగిన నాందేడ్ జింఖాన 128 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో సెమీస్‌లో ఆదిలాబాద్ జాహ్నవి, నిజామాబాద్ ఎలెవన్ జట్ల మధ్య పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ ఎలెవన్ జట్టు 127 పరుగులు చేసింది. లక్ష్యఛేదనకు దిగిన జాహ్నవి జట్టు 104 పరుగులకు కుప్పకూలింది. జట్టు క్రీడాకారులు నిర్లక్ష్యంగా బ్యాటింగ్, సమన్వయ లోపంతో రనౌట్లు అయ్యారు. ఆదివారం ఉదయం 11 గంటలకు నిజామాబాద్ ఎలెవన్, ఆదిలాబాద్ అఫ్తాబ్ జట్ల మధ్య తుదిపోరు జరగనుంది. కార్యక్రమంలో టీసీఏ జిల్లా కార్యదర్శి నరోత్తంరెడ్డి, తెరాస నాయకులు యూనుస్ అక్బానీ, పవన్‌రావు రంగినేని, సీనియర్ క్రీడాకారుడు అతవుల్లాఖాన్, భూమయ్య, గంగారెడ్డి, విజయ్, శ్రీధర్, ఉపాధ్యాయుడు లచ్చిరాం, వోస నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలరించనున్న ఉల్లాసినులు

ఆదివారం జరిగే తుదిపోరులో అభిమానులకు చీర్‌లీడర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అంతర్జాతీయ పొట్టిక్రికెట్ మాదిరిగా పోటీల నిర్వాహకులు మహారాష్ట్ర నుంచి ప్రత్యేక చీర్‌లీడర్స్ బృందాన్ని రప్పిస్తున్నారు. ముగింపు కార్యక్రమానికి మంత్రి జోగు రామన్న, పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరే రాజన్న, స్థానిక సర్పంచి ఆడెల్లు హాజరు కానున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

సెపక్‌తక్రా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



అతిథులకు గౌరవ వందనం చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా జట్టు క్రీడాకారులు

నస్పూర్ కాలనీ(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో తెలంగాణ స్థాయి 4వ అంతర్ జిల్లాల 'సెపక్‌తక్రా' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఏరియా ఇన్చార్జి జీఎం పీవీ సత్యనారాయణ, సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ ప్రేంరాజు అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ముందుగా తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చిపాస్ట్ నిర్వహించగా, అతిథులు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శ్రీరాంపూర్ ఏరియా కార్మిక క్షేత్రంలో రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి.


రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు

క్రీడలు, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది

- ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

తెలంగాణ ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పేర్కొన్నారు. పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే కేసీఆర్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించిందని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన శిక్షణను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లా కవులు, కళాకారులకు పెట్టింది పేరని, సింగరేణి పుణ్యమా అని మంచి నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని పేర్కొన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకొంటూ మెలకువలు నేర్చుకొని క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు.

మరింత ప్రచారం కల్పించాలి

- శాసన సభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు

సెపక్‌తక్రా క్రీడకు ఇప్పటికీ సింగరేణి ప్రాంతాల్లో తగిన ఆదరణ లేదని, దీనికి మరింత ప్రచారం నిర్వహించాల్సిన అవసరముందని శాసన సభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు సూచించారు. మొదట్లో కొన్ని జిల్లాలకే పరిమితమైన ఈ ఆట క్రమక్రమంగా రాష్ట్రమంతటికి వ్యాపిస్తోందని తెలిపారు. ఈ క్రీడల్లో నైపుణ్యాలు పెంచుకొని క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో రాణించి దేశానికి పతకాలు తీసుకురావాలన్నారు. అనంతరం ఏరియా ఇన్చార్జి జీఎం పీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో చాలా మంది జాతీయ స్థాయి పోటీల్లో ఆడుతున్నారని పేర్కొన్నారు. సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ ప్రేంరాజు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సహకరించడం వల్లనే శ్రీరాంపూర్ ఏరియాలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన చాలా మంది వర్ధమాన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యాలు ప్రదర్శించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోనే సెపక్‌తక్రా కమిటీ వైస్‌చైర్మన్ ఆర్.నారాయణరెడ్డి, పోటీల నిర్వాహన కమిటీ ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ బేర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సాగె వెంకటేశ్వరరావు, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ సీహెచ్.అశోక్, గోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


పోటీల్లో తలపడుతున్న ఆదిలాబాద్, హైదరాబాద్ జట్ల క్రీడాకారిణులు


సెపక్‌తక్రా ఆడుతూ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్సీ పురాణం

పల్లె రైతులు.. ప్రకృతి సాగులో నిష్ణాతులు

సేంద్రీయ ఎరువు తయారీ, దేశీ విత్తనంతోనే పంటల సాగు



సేంద్రీయ సాగుతో ఏపుగా పెరిగిన పసుపు, గోబీ పంట

ఇచ్చోడ, న్యూస్‌టుడే

వారు మారుమూల గ్రామీణ రైతులు. కానీ ప్రకృతి సాగులో అనుభవజ్ఞులు. వారు సాగు చేస్తున్న పంటల చీడపీడల నివారణకు కృత్రిమ రసాయన ఎరువులు, ద్రావణాలు వాడకుండా వారే తయారు చేసిన సహజ సేంద్రీయ ఎరువులు, ద్రావణాలు అడుగుమందుగా, పంటలకు పిచికారీగా వాడుతుంటూరు. భూసారాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఆదర్శ వ్యవసాయం చేస్తున్నారు. ఇచ్చోడ మండలంలోని నవెగాంకు చెందిన రైతులు గాయిక్వాడ్ పరమేశ్వర్, భగ్నూరే అశోక్. మార్కెట్‌లో విత్తనాలు కొనుగోలు చేయకుండా ఇంట్లో గల దేశీ విత్తనాన్నే పంటలకు వేస్తారు. ఎలాంటి రసాయన కారకాలు ఉపయోగించకుండా పంటల సాగు చేస్తూ, సేంద్రీయ ఎరువు ఉత్పత్తి చేస్తున్న ఆదర్శ రైతులపై 'ఈనాడు-ఈటీవీ' కథనం.

ఇచ్చోడ మండలం నవెగాంకు చెందిన గాయక్వాడ్ రామేశ్వర్ తనకున్న ఐదెకరాల వ్యవసాయ భూమిలో ప్రకృతి సేద్యం చేస్తున్నారు. తానే ఇంట్లో గల దేశీ విత్తనాన్నే వాడుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. మిశ్రమ పంటలు సైతం వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన చేనులోకి వెళ్లి చూస్తే రెండెకరాల్లో ఎల్లిగడ్డసాగు పక్కన టమాట పంట ఉంది. వాటి మధ్య మధ్యలో ములక్కాయ వేశారు. మరో రెండెకరాల్లో పత్తి తొలగించినప్పటికి కంది ఉంది. అందులోనూ మధ్యలో కుసుమ, మరో ఎకరం శనగ సాగు చేశారు. సేంద్రీయ సాగు చేయడం వల్ల రామేశ్వర్ భూమి మొత్తం మెత్తగా, గుల్లగా మారి భూసారం బాగా పెరిగింది. కాస్త నేలలో మట్టి తీస్తే వానపాములు పైపైనే దర్శనమిస్తాయి. ఆయన పంటలకు పట్టుకున్న చీడ పీడల నివారణతో పాటు తెగుళ్ల నివారణకు మాత్రం కృత్రిమ రసాయన ఎరువులు వాడకుండా తన పొలములో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారు పంటలకు వాడుతుంటాడు. తాను రూపొందించిన ద్రవజీవామృతం, పుల్లటి మజ్జిగను కంది, శనగ పంటకు పిచికారీ చేయగా ఏపుగా పెరిగి అధిక దిగుబడి వచ్చింది.

జీవామృత ద్రావణాల తయారీ

పుల్లటి మజ్జిగ, ఇంగువబెల్లం కలిపిన ద్రావణాన్ని పంటలకు పిచికారి చేస్తారు. పొటాషియం, అరటి, బెల్లంతో తయారు చేసిన మిశ్రమాన్ని ఏడు రోజుల తరువాత మరిగించి పెడుతారు. అలా చేసిన ద్రావణాన్ని పంటలకు వాడుతుంటారు. తినే నూనెను సైతం డ్రిప్‌ద్వారా ఎరువుగా అందజేస్తారు. వెస్ట్‌డికంపోసర్ అనే సహజ మందును తయారు చేసి ఆవుపేడ, 2కిలోల బెల్లం కలిపి పిచికారి చేస్తారు. 200 లీటర్ల నీరు తీసుకుని 2 కిలోల బెల్లం తీసుకుని ఏడు రోజుల పాటుగా మిశ్రమంగా తయారు చేసి ద్రావణం తయారవుతుంది. ఆ మందును దశల వారిగా పంటలకు వాడుతుంటాడు. ద్రవ జీవామృతం(పశుపేడ, ఆవుమూత్రం, పప్పు దినుసుల పిండి, బెల్లం, పిడికెడంత జీవులు గల భూమి మట్టిని మరగపెట్టిన తరువాత 48 నుంచి 72గంటల తరువాత ద్రవజీవామృతం తయారవుతుంది. ఘన జీవామృతం పశుపేడ, గోమూత్రం, బెల్లం, పడికెడంత జీవులు గల మట్టి, వాడిన చాయ్‌పత్తి, పంటతుక్కు, వృథా తినుపదార్థాలు కలిపిన మిశ్రమాన్ని వాడుతుంటారు.



ఈయన భగ్నూరే అశోక్. వర్మీ కంపోస్టు అనే సహజ ఎరువును గత ఎనిమిదేళ్లుగా తయారీ చేస్తున్నారు. అందుకు తన ఇంటి వద్ద 14 బెడ్లు కట్టించాడు. అందులో పశుపేడ, పిడికెడంత సారవంతమైన మట్టి, ఎడ్డిన పంట తుక్కు, సోయాగడ్డి, వృథా తినుపదార్థాలు తదితర వాటితో పాటు వానపాములను వేసి నీటిని చల్లి ఎరువును తయారు చేస్తాడు. అలా చేసిన ఎరువును 40 కిలోల బస్తాను రూ.300చొప్పున జిల్లాలోని పలువురు రైతులు చెల్లించి తీసుకెళుతుంటారు.





ఈయన గాయిక్వాడ్ రామేశ్వర్. ఇచ్చోడ మండలం నవెగాం రైతు. సేంద్రీయ వ్యవసాయం చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. పంటలకు తాను తయారు చేసిన వెస్ట్ డి కంపోసర్, ద్రవ, ఘన జీవామృతం వంటి సేంద్రీయ ఎరువులు వాడుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఇందుకు పశుపేడ, బెల్లం, తినె నూనె, పుల్లటి మజ్జిగ, ఇంగువ, అరటి తదితర వాటితో ద్రావణాలు తయారు చేసి పంటలకు పిచికారీ చేస్తుంటారు. అలా ప్రస్తుతం సోయా, ఎల్లి, శనగ, కంది, టమాట తదితర పంటలు ప్రస్తుతం ఏపుగా పెరిగి అధిక దిగుబడుల దిశగా ఉన్నాయి.

నేలసారం పెరిగి లాభం చేకూరుతుంది

- గాయిక్వాడ్ రామేశ్వర్, రైతు నవెగాం, ఇచ్చోడ మండలం

సహజ ఎరువు వాడకం వల్ల నేలసారం పెరిగి చాలా లాభం కలుగుతుంది. భూమి గట్టిదనం పోయి మెత్తబడి గుల్లగా మారుతుంది. నేలలో వానపాములు తదితర జీవుల వృద్ధి పెరిగి భూమితో పాటు పంటలకు మేలు చేస్తాయి. నేను గత నాలుగేళ్లుగా సహజ ఎరువులు వాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నా. ఇంట్లోనే గల ఎల్లి, టమాటను దేశివిత్తనంగా నాటుతున్నా. అవి దిగుబడులు వస్తున్నాయి. ఎలాంటి రసాయన మందులు వాడక పోవడంతో నా దగ్గర కందులు, సోయలు, ఎల్లి, టమాటలు సహజ పంటలు కనుక కొనుగోలు చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తారు. సహజంగా పండించిన పంటలకు రుచి ఎక్కువ, పోషకాలు మెండుగా ఉండడంతో పలు అనారోగ్య సమస్యలు సైతం దూరమవుతాయి.

వర్మీ కంపోస్టు ఎరువు తయారీలో నిపుణులు భగ్నూరే అశోక్

నవెగాంకు చెందిన భగ్నూరే అశోక్ అనే రైతు గత ఎనిమిదేళ్లుగా సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారు. కృత్రిమ ఎరువు, రసాయనాలు వాడకుండా సాగులో వచ్చే ఫలితాలు ఎంతో బాగుంటాయని తన ఇంటి వద్దనే ప్రత్యేకంగా వర్మీకంపోస్టు తయారీ కుండీలను తయారు చేస్తూ రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వర్మీ తయారీకి 14 బెడ్లను నిర్మించారు. ప్రతి బెడ్‌లో పశుపేడ, ఎండిన పంట తుక్కు, పిడికెడంత సారవంతమైన మట్టి, కుళ్లిన సోయాగడ్డి, వృథా అయిన తినుపదార్థాలు, వానపాములు ప్రతి బెడ్‌కుండీలోనూ వేశారు. అలా రోజు ఉదయం, సాయంత్రం నీరు పట్టిస్తూ వాటిని కలుపుతారు. అలా బలమైన వర్మీ కంపోస్టు సేంద్రీయ ఎరువును ఏటా తయారు చేస్తారు. తాను తయారు చేసిన ఎరువును పంటలకు వాడడంతో అధిక దిగుబడులు సాధిస్తూ ఎలాంటి చీడపీడలు లేక బాగుంటున్నాయి. ఈయన వద్ద వర్మీ కంపోస్టు తయారీని తెలుసుకుని మహారాష్ట్ర, ఆదిలాబాద్, ధరంపురి, తలమడుగు బరంపూర్, నిర్మల్ తదితర ఏరియాల నుంచి వచ్చి రైతులు వర్మీ కంపోస్టు ఎరువును 40 కేజీల ఎరువు బస్తాకు రూ.300 చొప్పున చెల్లించి వారి పొలాలలకు తీసుకెళుతుంటారు. వానాపాములను సైతం విక్రయిస్తుంటారు. ప్రస్తుతం అశోక్ చేనులో పసుపు, శనగ, గోబి పంట ఉంది. సేంద్రీయ పద్ధతిలో ఆ పంటల సాగు చేయడంతో అవి ఏపుగా పెరిగాయి. నేలసారాన్ని సైతం పరిశీలిస్తే చాలా మన్నికగా ఉంది.

తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటల సాగు

- భగ్నూరే అశోక్, రైతు, నవెగాం, ఇచ్చోడ మండలం



సేంద్రీయ సాగు ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటల సాగు సాధ్యమవుతుంది. నేలసారం దెబ్బతినకుండా ఉంటుంది. అలాగే చీడపీడలు, తెగుళ్లు సోకే అవకాశాలు చాలా తక్కువ. సేంద్రీయ సాగుకు రైతులందరు అలవాటు పడాలి. మన విత్తనం మనమే రూపొందించుకుని, మన ఎరువును మనమే తయారీ చేసుకోవచ్చు. ఎనిమిదేళ్లుగా వర్మీకంపోస్టు ఎరువును తయారీ చేస్తుంటా. చాలా మంది రైతులు వచ్చి నా దగ్గర కొనుగోలు చేసి తీసుకెళుతుంటారు. ఎరువు వాడిన తరువాత ఫలితాల బాగున్నాయని చెబుతున్నారు. ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలి.

శవవాహిని అపశకునమట..

పుర స్థలంలో నుంచి తీసేసి.. రోడ్డుపక్కన వదిలేసి..



పురపాలక సంఘం కార్యాలయం ఎదుట రహదారి పక్కనే నిలిపిన శవవాహిని

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: పార్థాయా ప్రతిభోధితాం.. భగవతే నారాయణ స్మయం.. అంటూ పుర వీధుల్లో భగవద్గీత శ్లోకాలు మైక్ ద్వారా వినిపించాయంటే చాలు.. ఎవరైన చనిపోయినట్లే అని అర్థం చేసుకోవాలి. జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ పట్టణంతోపాటు చుట్టుపక్కల కాలనీల్లో ఎవరైన తనువు చాలిస్తే ఇలా భగవద్గీత శ్లోకాలతో వాహనంలో వారి పార్థివదేహాన్ని ఉంచి శ్మశాన వాటికకు తీసుకెళ్తారు. ఆ వాహానాన్ని శవవాహిని అని పిలుస్తారు. పట్టణంలో ఇలా రెండు వాహానాలు ఉన్నాయి. ఒకటి జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా మరొకటి కిరాణమర్చంట్ అసోసియేషన్ నిర్వహిస్తోంది. ఖర్చులన్ని వారే భరిస్తారు. కులమతభేదాలకు అతీతంగా ఎవరు అడిగినా వాహనం పంపిస్తారు. అయితే కిరాణ మర్చంట్ అసోసియేషన్ శవవాహిని ఇటీవల వరకు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఎదుట సంప్‌హౌస్ పక్కన ఖాళీ స్థలంలో నిలుపుదల చేసేవారు. అక్కడ ప్రహరీ నిర్మాణం పేరిట వాహనాన్ని అక్కడినుంచి తొలగించారు. నిర్వాహకులకు ఎక్కడా స్థలం లేకపోవడంతో మళ్లీ అక్కడికే తీసుకురాగా పుర స్థలంలో పెట్టేందుకు నిరాకరించారు. దీంతో పుర కార్యాలయం ఎదుట రోడ్డుపక్కన నిలుపుతున్నారు. ప్రహరీ నిర్మాణమైనా రోడ్డుపక్కనే పెడుతున్నారు. పుర పాలకవర్గం, యంత్రాంగం వాహనం తమ ఆవరణలో ఉంటే వారికి అపశకునమని లోన నిలిపేందుకు విముఖత కనబరుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చనిపోయినప్పుడు ఈ వాహనం ప్రతిఒక్కరికి గుర్తుకు వస్తుంది. శవాన్ని మోసుకుపోయే కష్టం లేకుండా మంచి ఏర్పాటు చేసినట్లు ప్రతిఒక్కరు అంతిమయాత్రలో కొనియాడుతారు. ఇప్పటివరకు వేలాదిమందిని మోసికెళ్లిన ఈ వాహనం నిలిపేందుకు స్థలం లేక ఇలా అనాథగా మారింది. ఈ దారి గుండా రాకపోకలు సాగించేవారు ఆ వాహానాన్ని చూస్తు ఎందుకు రోడ్డుపక్కన నిలుపుతున్నారో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు.



బోథ్ మార్కెట్ యార్డులో భాజపా నాయకులను తెరాసలో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలే తెరాసను గెలిపిస్తాయి

ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్

బోథ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తెరాసను గెలిపిస్తాయని, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో తమ ప్రభుత్వం ఏర్పడనుందని ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ యార్డులో ఆయన ఆధ్వర్యంలో భాజపా నుంచి పలువురు నాయకులు తెరాస పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. చేరిన వారిలో మునిగెల శ్రీహరితో పాటు పలువురు ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదచల్లె ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు అభివృద్ధికి సహకరించి బంగారు తెలంగాణ నిర్మాణానికి పాటుపడాలని హితవు పలికారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ నల్ల శారద, ఎంపీపీ గంగుల లక్ష్మి, తెరాస మండల అధ్యక్షుడు రుక్మన్‌సింగ్, గ్రంథాలయ డైరెక్టర్ రమణాగౌడ్, మాజీ ఎంపీపీ ముత్యంరెడ్డి, నాయకులు వై.లింగారెడ్డి, నారాయణరెడ్డి, రామాయి సదానంద, గంగుల మల్లేష్, రాసం దేవన్న, జగన్‌రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

ఎదులాపురం, న్యూస్‌టుడే: 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి బాలలకు న్యాయం చేయటానికి కృషి చేయాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ ముడుగు అమృత్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమైన నేపథ్యంలో శనివారం సీడబ్ల్యూసీ(బాలల సంక్షేమ సమితి) కార్యాలయంలో వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఖరారు చేసిన ప్రణాళిక మేరకు ఈ నెలాఖరు వరకు తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి, అవసరమైన వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. ఇందులో పోలీస్, బాలల సంక్షేమం, కార్మిక, విద్య, వైద్య, రెవెన్యూ, క్రీడలు, స్వచ్ఛంద సంస్థలు, డీసీపీఓ, చైల్డ్‌లైన్ శాఖలు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు మిర్జా యాకూబ్‌బేగ్, మమత, శ్రీకాంత్, ఖాజామియ్యా, జిల్లా పరివీక్షణ అధికారి ముంజం రాజు, డీసీపీఓ రాజేంద్రప్రసాద్, ఎల్‌పీఓ రమేష్, కే.ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ చైర్మన్ ముడుగు అమృత్‌రావు

ఆదిలాబాద్

అప్పులు సకాలంలో చెల్లించాలి

నేరడిగొండ: తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్ అడెల్లు మహిళా సంఘ సభ్యులకు తెలిపారు. నేరడిగొండ మండలం తేజాపూర్ గ్రామంలో శనివారం స్వాతిక గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు, స్త్రీనిధి, ద్వారా తీసుకున్న రుణాలను వాయిదాల ప్రకారం చెల్లించాలని, రుణాలను చెల్లించిన సంఘాలకు నూతన అప్పులను అందిస్తామన్నారు.

8 నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభం

సిరికొండ: మండల కేంద్రంలో ఈ నెల 8వ తేది నుంచి క్రికెట్ పోటీలను తెరాస నాయకుల సహకారంతో యువచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు బొడ్డు దత్తు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ. 1111, ద్వితియ ద్వితియ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 6001 నగదును పారితోషకంగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛతే గీటురాయి!

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే:

ఆదిలాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతగా.. సర్వాంగ సుందరంగా మార్చేందుకు అధికారులు ముమ్మర యత్నాలు చేస్తున్నారు. పురపాలకానికి నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందాలంటే ఇది ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది. స్వచ్ఛతే గీటురాయిగా భావిస్తున్న కేంద్రప్రభుత్వం నిధుల విడుదలకు పురపాలికలకు పరీక్ష పెడుతోంది. పట్టణ పరిశుభ్రతకు సంబంధించి అంశాల ఆధారంగా మార్కులు కేటాయించి ర్యాంకులను ప్రకటించనుంది. ఇందులో మెరుగైన ప్రతిభ కనబరిస్తేనే రానున్న రోజుల్లో కేంద్రం నుంచి నిధులను రాబట్టుకునేందుకు ఆస్కారముంటుంది. ఆదిలాబాద్ పురపాలకానికి ఈ నెల 8వ తేదీన దిల్లీ నుంచి పరిశీలన బృందాల సభ్యులు రానున్నారు. వీరి రాకను దృష్టిలో ఉంచుకున్న అధికారులు ఇప్పటికే పట్టణంలో ముమ్మర ప్రచారం చేపడుతున్నారు. పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పనితీరుపై 'న్యూస్‌టుడే' కథనం.

ఆదిలాబాద్ పురపాలకానికి రానున్న దిల్లీ బృందం సభ్యులు పట్టణంలో స్వచ్ఛతకు సంబంధించి అన్ని అంశాలను పరిశీలించనున్నారు. వీధుల్లో చెత్త సేకరణ, ఇంటింటి చెత్త సేకరణ, తడి,పొడి చెత్త వేర్వేరు చేయడం, రోడ్లు, మురుగుకాల్వల శుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, డంపింగ్‌యార్డు నిర్వహణ, కాలనీల్లో, ఇంటి ముందు పరిసరాల పరిశుభ్రత, ఇందులో ప్రజల భాగస్వామ్యం తదితర వివరాలను తెలుసుకోనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని దీనికి ఉపయోగించడం వంటివి పరిగణలోకి తీసుకోనున్నారు. పురపాలక సంఘం అందించే సేవల వినియోగం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాల్సి ఉంటుంది. మరుగుదొడ్డి నిర్మాణంతో పాటు వినియోగించాల్సి ఉంటుంది. బహిరంగ మలవిసర్జన చేయకుండా ఉండటం, ప్రతి ఇంట్లో వేర్వేరుగా రెండు చెత్తబుట్టలు పెట్టి పురపాలక వాహనానికి అందించడంలాంటివి చేయాలి. నివాసగృహాలు, వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లోని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేయకుండా ఉండాలి. వీటితో పాటు స్వచ్ఛతకు సంబంధించి మరిన్ని అంశాలను మెరుగ్గా ఉండేలా చూడాల్సి ఉంటుంది. సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ.. వాటి నిర్వహణ తీరును సైతం పరిశీలించనున్నారు. పట్టణ ప్రజలు ఇందులో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఇంటింటి ప్రచారం చేస్తున్న పురపాలక అధికారులు, సిబ్బంది

ఎవరినైనా అడగవచ్చు..?

కేంద్రప్రభుత్వం ఈ స్వచ్ఛత ఆధారంగానే పురపాలకానికి నిధులు కేటాయించే అవకాశం ఉంటుంది. దిల్లీ నుంచి రానున్న పరిశీలన బృందం సభ్యులు పట్టణంలో ఎక్కడైనా స్వచ్ఛతను పరిశీలించేందుకు ఆస్కారముంది. ముఖ్యంగా వివిధ కాలనీల్లోని ప్రజలను స్వచ్ఛత గురించి, పురపాలకం సేవల గురించి ఆరా తీయనున్నారు. అందుకు అధికారులు సైతం అన్ని విధాలా పరిస్థితులను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కాలనీలవారిగా పాఠశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛత పాటించేందుకు విద్యా


ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా తడి, పొడి చెత్తను సేకరిస్తున్న సిబ్బంది

- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విస్తృత ప్రచారం
- ర్యాంకుల ఆధారంగానే నిధులు
- రేపు పట్టణానికి పరిశీలన బృందాల రాక

సంస్థల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. పురపాలకం, మెప్మా సిబ్బందితో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యులతో కొన్ని రోజులుగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. స్వచ్ఛసర్వేక్షణ్‌పై అందరికీ అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఇంటింటికి వెళ్లి విడమర్చి చెబుతున్నారు. ఇప్పటికే మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయించిన అధికారులు వాటిని వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ మలవిసర్జనకు వెళ్లకుండా కొన్ని రోజులుగా అవగాహన కల్పిస్తున్నారు. బృందం సభ్యులు పట్టణంలో ఏ మూలకు వెళ్లి స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి అడిగినా చెప్పే విధంగా తయారుచేస్తున్నారు. ఇప్పటి వరకు ర్యాలీలు నిర్వహించిన అధికారులు రెండు రోజుల నుంచి ఆటో ద్వారా ప్రచారం చేపడుతున్నారు.

మార్కుల ఆధారంగా ర్యాంకులు

స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా వివిధ అంశాల మెరుగుకు మార్కులు కేటాయించారు. మొత్తం 4వేల మార్కులు


స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న పురపాలక అధ్యక్షురాలు మనీష, అధికారులు

- ఆదిలాబాద్ పట్టణంలో మరుగుదొడ్ల కోసం వచ్చిన దరఖాస్తులు: 5968
- అర్హులైనవిగా గుర్తించినవి: 3879
- వివిధ కారణాలతో తిరస్కరించినవి: 2089
- పూర్తిచేసిన మరుగుదొడ్లు: 3879

ఉంటాయి. స్వచ్ఛతపై కిందిస్థాయి అధికారుల పనితీరుకు 1600 మార్కులు, సర్వే బృందం పరిశీలించిన విషయాలకు 1200మార్కులు, స్థానికులు చెప్పిన అభిప్రాయాలకు 1400 మార్కులను కేటాయించనున్నారు. పరిశీలన ప్రాంతాలు, అధికారుల పనితీరు, స్థానికుల అభిప్రాయాలు సంతృప్తికరంగా అనిపిస్తే వాటి ఆధారంగా మార్కులను కేటాయించనున్నారు. వీటి ఆధారంగానే ర్యాంకులను ప్రకటించనున్నారు. ఇందులో మన పురపాలకం మెరుగైన స్థానం పొందితే రానున్న రోజుల్లో అభివృద్ధికి కేంద్రం నుంచి మరిన్ని నిధులు రాబట్టేందుకు ఆస్కారం ఉంటుంది.

మెరుగైన ర్యాంకు సాధిస్తాం

- మారుతి ప్రసాద్, పురపాలక కమిషనర్



ఆదిలాబాద్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఇప్పటికే విస్తృత ప్రచారం చేపట్టాం. కాలనీలవారిగా ఇంటింటికి వెళ్లి స్వచ్ఛతపై అవగాహన కల్పించాం. చెత్త సేకరణతో పాటు పరిసరాల పరిశుభ్రత, డంపింగ్‌యార్డు నిర్వహణ తదితర అన్నింటిని మెరుగుపర్చాం. కానీ కొన్ని రోజులుగా అంతర్జాల సేవలకు విఘాతం ఏర్పడటంతో పట్టణ వాసులు స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేకపోయారు. ఇది కొంత అవరోధంగా మారనుంది. మిగతా అంశాలు మాత్రం మెరుగ్గానే ఉన్నాయి. ఆశించిన మార్కులు సాధించి మెరుగైన ర్యాంకు సాధిస్తామనే నమ్మక ఉంది.

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బేల: సరిహద్దులోని పెన్‌గంగ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఎస్సై కోల నరేష్ పట్టుకున్నారు. సాంగిడి మీదుగా ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జరిమానా కోసం తహసీల్దార్‌కు రిపోర్టు చేశామని ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలించవద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



కూరగాయల ధరలు

ఎదులాపురం: నిన్నటి ధరలు ఒక కిలో రూపాయల్లో టమాట 10, వంకాయలు 30, బీరకాయలు 70, బెండకాయలు 50, దొండకాయలు 30, కాకరకాయలు 50, చిక్కుడుకాయ 50, గోరుచిక్కుడు 60, సోరకాయ 30, సిమ్లామిర్చి 60, ఆకుగోబి 20, పువ్వుగోబి 40, పచ్చిమిరపకాయలు 60, అలిచింతకాయ 30, దోసకాయ 30, క్యారెట్స్(గాజర్) 30, ములగకాయ 120, ఉల్లిగడ్డలు 40, వెల్లుల్లి 60, ఆలుగడ్డలు 15, ఆకుకూరలు రూ.10కి మూడు కట్టలు, కొత్తిమీర ఒక కట్ట రూ. 5.

తెరపై ఈనాడు

మహేశ్వరీ.. ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)
నటరాజ్ 70ఎంఎం.. ఒక్క క్షణం
నటరాజ్ డీలక్స్.. 2 కంట్రీస్
గణేష్ .. మాతంగి

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, న్యూస్‌టుడే: పశు వైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకొని పశుసంపదను పెంపొందించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డి.సురేష్ సూచించారు. శనివారం జైనథ్ మండల కేంద్రంలోని పెండల్వాడ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలి కుంటువ్యాధిని నిర్మూలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గత నెల డిసెంబర్ 29 నుంచి జనవరి 13 వరకు ఈశిబిరాల్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈవ్యాధి సోకిన పశువులు నోటిలో, కాళ్లగిట్టల్లో పుండ్లు ఏర్పడి వ్యవసాయానికి పనికిరాకుండా పోతాయన్నారు. దీంతో పాటు విపరీతమైన జ్వరప్రభావంతో పాలిచ్చే శక్తి క్షీణిస్తుందన్నారు. ఈవ్యాధి సోకిన పశువులకు సరైన సమయంలో చికిత్సలు అందకపోతే చనిపోయే ప్రమాదముందన్నారు. పశు పోషకులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశుసంపదను పెంపొందించాలని సూచించారు.


స్వచ్ఛందకార్యకర్తలతో కలిసి దూడ ఆరోగ్యస్థితిని పరీక్షిస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డి.సురేష్

కార్యక్రమంలో పెండల్వాడ గ్రామ పశువైద్యుడు కస్తాల అన్నారావు, ఆఫీసు సిబ్బంది అఖిల్, స్వచ్ఛంద కార్యకర్తలు గంద్రత్‌గణేష్, గౌరు కోటేశ్వర్, ప్రభాకర్, కుంట ప్రవీణ్, సర్పంచి జ్యోతికిషన్, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస పంటల సాగుపై ప్రసారం

శాంతినగర్, న్యూస్‌టుడే: ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా ఆదివారం పశుగ్రాస పంటల సాగుపై కార్యక్రమం ప్రసారమవుతుందని కేంద్రం సహాయ సంచాలకుడు సుమనస్పతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్‌వాణిలో భాగంగా రాత్రి 7.15 గంటల నుంచి 7.45 గంటల వరకు కార్యక్రమం ప్రసారమవుతుందన్నారు. విజయడైరీ సంచాలకుడు మధుసూదన్‌రావుతో ముచ్చటిస్తూ కార్యక్రమం ప్రసారమవుతుందన్నారు. రాత్రి 9.35 గంటలకు 'ఇగ ఇనుండ్రి' కార్యక్రమంలో రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ సేవల గురించి వివరిస్తారన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంచాలకుడు డి.రాజరెడ్డి వివరిస్తారన్నారు.

సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన

జైనథ్, న్యూస్‌టుడే: సేంద్రీయ వ్యవసాయం, ఎరువుల తయారీపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జైనథ్ మండలంలోని సాంగ్వి(కె) గ్రామంలో రైతులకు వ్యవసాయ విస్తీర్ణ అధికారి తౌసిఫ్ వివరించారు. పంట పొలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనాస్ తయారీ, వాడకం వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ట్రైకోడెర్మా వాడకం వల్ల మొక్కల్లో వచ్చే ఎండు తెగులు నివారించవచ్చన్నారు. సుడోమోనాస్ వల్ల మొక్కల్లో వచ్చే వేరు కుళ్లు, నారుకుళ్లు, మొదలు కుళ్లు తెగుళ్లను నశింపజేయవచ్చన్నారు. మొక్కలకు వచ్చే తెగుళ్లను నివారించేందుకు రైతులు స్వయంగా వీటిని తయారుచేసుకొని వాటి వాడకంతో అధిక దిగుబడులు పొందాలని సూచించారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి తౌసిఫ్

ఆదిలాబాద్

పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఇచ్చోడ మండలం అడెగామ(బి) ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఆ పాఠశాల ఛైర్మన్ ప్రదీప్, ప్రధానోపాధ్యాయుడు కె.మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

ఒంటికి, రెంటికి ఇబ్బందులే

★ ప్రధాన కూడళ్లలో సులభ్‌కాంప్లెక్సులు లేక యాతనలు

ఎదులాపురం, న్యూస్‌టుడే:

రోజు రోజుకు ఆదిలాబాద్ పట్టణంలో జనాభా పెరగటంతో పాటు వివిధ పనుల కోసం పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇలా వచ్చిన వారు అత్యవసరాలైన ఒంటికి, రెంటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆశించిన స్థాయిలో పట్టణంలో సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడం వారికి ఇబ్బందిగా మారింది. ఈ విషయంలో మహిళలు మరిన్ని యాతనలకు గురవుతున్నారు. అత్యవసరంగా ఒంటికి, రెంటికి వెళ్లాల్సి వస్తే ఈ విషయంలో సౌకర్యం లేక పోవటంతో పనులను మధ్యలోనే వదిలి వెళ్లిపోవాల్సి వస్తోంది. పట్టణంలో సులభ్ కాంప్లెక్స్‌లు లేక ఎదురవుతున్న ఇబ్బందులపై 'న్యూస్‌టుడే' కథనం.

ఆదిలాబాద్ పట్టణంలో దాదాపు 26వేలకు పైగా జనాభా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి రోజూ వేలాది మంది కొనుగోళ్లు, అమ్మకాలు, తదితర పనులపై జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఒంటికి, రెంటికి వస్తే సమీప ప్రాంతాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక నరకయాతనకు గురవ్వాల్సి వస్తోంది. వినాయక్‌కూడలి, రైతుబజార్, అంబేడ్కర్‌కూడలి, గాంధీకూడలి, ఎన్టీఆర్‌కూడలి ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

సులభ్‌కాంప్లెక్స్‌లు అవసరమైన ప్రాంతాలు

- వినాయక్‌కూడలి
- గాంధీ కూడలి
- గాంధీ ఉద్యానవనం
- ఎన్టీఆర్(తెలంగాణ) కూడలి
- రైల్వే స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ బస్టాప్ వద్ద

ప్రతిపాదనలు అమలుకు దూరం

రైతుబజార్ వద్ద, గాంధీ కూడలి వద్ద తదితర ప్రాంతాల్లో సులభకాంప్లెక్‌లను నిర్మించడానికి మూడేళ్ల కిత్రమే ప్రతిపాదనలు తయారు చేశారు. రైతుబజార్ వద్ద ఇది వరకు సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభిస్తే అప్పట్లో అక్కడ శనిమందిరం ఉందని కొందరు వ్యతిరేకించారు. దీంతో ఈ పనులను ఆపేశారు. అప్పటి నుంచి ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చేయకుండా అలాగే వదిలేశారు. గాంధీకూడలి వద్ద ఈ సమస్య తీవ్రంగానే ఉంది.



పట్టణంలోని గ్రంథాలయం వద్ద ఇటీవల నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్

ప్రస్తుతం మూడు మాత్రమే పూర్తి

ఇది వరకు ప్రతిపాదించిన వాటిలో ఇప్పటికి కేవలం మూడు సులభ్ కాంప్లెక్స్‌లు మాత్రమే పూర్తి చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు, జిల్లా గ్రంథాలయం వద్ద, ఎస్‌బీఐ బ్యాంకు(శివాజీ కూడలి) ప్రాంతాల్లో మాత్రమే నిర్మించారు. అంబేడ్కర్‌కూడలి, పంజాబ్‌కూడలి ప్రాంతాల్లో కాంప్లెక్స్‌లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవి పూర్తయినా కూడా మిగతా వాణిజ్య సముదాయ ప్రాంతాలు, కూడళ్ల వద్ద వీటి అవసరముంది. రైల్వే స్టేషన్ వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న బస్టాండ్ వద్ద సైతం పలువురు గ్రామీణులు వివిధ గ్రామాలకు వెళ్లడానికి బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. ఇక్కడ ఈ అవసరాలు తీర్చుకోవడానికి ఎటువంటి ఏర్పాట్లు లేవు. గాంధీ ఉద్యానవనం వద్ద కూడా సులభ్‌కాంప్లెక్స్ ఆవశ్యకత ఎంతో ఉంది. ఇక్కడే స్టేడియం కూడా ఉంది. గాంధీ ఉద్యానవనానికి పట్టణవాసులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి కూడా పలువురు వస్తుంటారు. మైదానానికి ఉదయపు నడకకు పట్టణవాసులు తెల్లవారు జామునే వస్తుంటారు. వీరందరికి అవసరాలు తీర్చటానికి ఇక్కడ సులభ్‌కాంప్లెక్స్ ఆవశ్యకత ఉంది.

అన్ని చోట్ల సులభ్‌కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నాం

- రంగినేని మనీష, పురఅధ్యక్షురాలు



గతంలో ప్రతిపాదించిన జిల్లా గ్రంథాలయం, ఆర్టీసీ బస్టాండ్, ఎస్‌బీఐ వద్ద ఇప్పటికే సులభ్‌కాంప్లెక్స్‌ల నిర్మాణం పనులు పూర్తి చేయించాం. అండేడ్కర్, పంజాబ్ కూడళ్లలో పనులు కొనసాగుతున్నాయి. రైతుబజార్ వద్ద నిర్మించతలపెట్టిన సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణం పనులపై వ్యతిరేకత రావటంతో దాన్ని సాత్‌నాల బస్టాండ్‌కు మార్చాం. గాంధీపార్కు వద్ద కూడా దీన్ని నిర్మించనున్నాం. అక్కడ త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. ఇక గాంధీ కూడలి వద్ద స్థల సమస్య కారణంగా నిర్మించలేకపోతున్నాం. పట్టణంలో ఇతర ప్రాంతాల్లో కూడా అవసరమైన చోట నిర్మించడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ విషయమై పరిశీలన చేసి వీలైన ప్రతీ చోట నిర్మించి ఇబ్బందులు తొలగిస్తాం.


యాచకులకు అన్నదానం చేస్తున్న గోమాతసేవా సమితి సభ్యులు

యాచకులకు అన్నదానం

ఉదారతను చాటిన మానవసేవా సభ్యులు

శాంతినగర్, న్యూస్‌టుడే: మానవసేవే మాధవసేవా సభ్యులు యాచకులకు అన్నదానం చేసి మానవతను చాటారు. శనివారం జిల్లాకేంద్రంలోని శనీశ్వరుని మందిరం వద్ద కూర్చుని యాచిస్తోన్న యాచకులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. జాదవ్ సూరజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు చౌహాన్ శశికళ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. పేద వారు, యాచకులకు ఒకరోజైనా కడుపునిండా భోజనం పెట్టాలనే సంకల్పంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోమాత సేవాసమితి సభ్యులు కనక నర్సింగ్, హెచ్. రామకృష్ణ, రంజనికర్ రాహుల్, శ్రీనివాస్, దత్తు మహరాజ్, ప్రభాకర్, విజయ్, భగవాండ్లు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువత ముందుండాలి

తలమడుగు, న్యూస్‌టుడే: సామాజిక సేవలో యువత ముందుండాలని తహసీల్దార్ అతిఖొద్దీన్ అన్నారు. తలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మందగూడలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి విద్యార్థులు కృషిచేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవతో పాటు చదువులోనూ రాణించాలని సూచించారు.

అధ్వాన రహదారితో అవస్థలు

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలంలోని పిప్పల్‌ధరి పంచాయతీ పరిధిలోని పెద్ద సల్పలగూడ గ్రామ రహదారి అధ్వానంగా మారింది. ఏళ్లుగా రహదారి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్ష కాలంలో సమస్య తీవ్రంగా మారుతోంది. గ్రామం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా కనీస సౌకర్యాలు నోచుకోని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.


అధ్వానంగా మారిన పెద్ద సల్పలగూడ రహదారి

స్వచ్ఛత పాటించకుంటే జరిమానా

పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛత పాటించకుంటే తప్పనిసరిగా జరిమానా విధించనున్నట్లు పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం పురపాలక కౌన్సిలర్లు, అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో అవగాహన కల్పించారు. ఈ నెల 8న దిల్లీ నుంచి పరిశీలన బృందాలు రానున్న నేపథ్యంలో పట్టణంలో విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించారు. దుకాణాల వద్ద వెళ్లి చెత్తా చెదారం ప్రత్యేకంగా బుట్టల్లో వేయాలని సూచించారు. రహదారిపై చెత్త వేయడం, దుకాణాల వద్ద అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తే పురపాలకం ఆధ్వర్యంలో జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేశారు. స్వచ్ఛతకు పట్టణవాసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ మారుతి ప్రసాద్, కౌన్సిలర్లు బండారి సతీష్, సురేష్ జోషి, ఆవుల వెంకన్న, కలీమ్, గంద్రత్ రాజు, అశ్వక్, శైలేందర్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


దుకాణ యజమానికి అవగాహన కల్పిస్తున్న పురపాలక అధ్యక్షురాలు మనీష, అధికారులు

12న చిన్నారులకు గుండె వైద్య ఉచిత శిబిరం

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 12న చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ్ ఆధ్వర్యంలో రిమ్స్‌లోని రెండో అంతస్తులో ఉన్న డైస్ కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త టి.ప్రభాకర్‌రెడ్డి, డైస్ మేనేజర్ అడె జైవింద్‌నాయక్‌లు తెలిపారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 18 ఏళ్ల వయస్సున్న పిల్లలందరికి గుండె సంబంధిత వ్యాధులకు శిబిరంలో హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రుల కార్డియాలజిస్ట్ ప్రశాంత్‌పాటిల్, గుండె వైద్య నిపుణుడు సునిల్‌కుమార్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన పిల్లలకు 2డీ ఈకో(గుండె స్కానింగ్) పరీక్షలు కూడా చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AUTOMOTIVE

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్రః 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

BUSINESS SERVICES

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www. hindustansoya.org

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

సోయాపాల తయారీ యంత్రం అమ్మబడును. పూర్తి వివరాలకు సంప్రదించండి. ఈశ్వర్ హెల్త్ ఫుడ్స్, నస్పూర్, మంచిర్యాల్. Cell: 94920 02630.

న్యూ లాంచింగ్ ఆఫర్: R.Blue Groups హైద్రాబాద్, మంచిర్యాల. తక్కువ పెట్టుబడి, తక్కువ టైంలో ఎక్కువ సంపాదన. 100% Land సెక్యూరిటీ, రిఫరల్ ఇన్‌కం, డైలీ ఇన్‌కం. సంప్రదించండి. సెల్: 83742 57080.

COMPUTER EDUCATION

Limra Inforsys Computer Education 50% off Tally GST, PGDCA, DTP, Multimedia, C, C++ Etc... Netaji Chowk, ADB. ✆: 9533850123.

MULTIMEDIA

1+1 న్యూ ఇయర్ ఆఫర్: ఏదైనా ఒక కోర్సులో (2D/3D ఆనిమేషన్/VFX/వెబ్ డిజైన్) ఫీజు చెల్లించి చేరండి& కోర్సుకు సంబంధించిన మిగితా టాపిక్స్/సాఫ్ట్ వేర్లు ఉచితంగా నేర్చుకోండి. # శిక్షణ తర్వాత ఉద్యోగం కల్పించబడును. ARENA ఆనిమేషన్, KNR. ✆ 99513 77744.

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (PPTTC) ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడును. 10th, ఇంటర్, డిగ్రి చదివినవారు అర్హులు. శ్రీ మిత్ర అకాడమి, మంచిర్యాల. Cell No: 87905 60307.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 99590 68816, 94946 22053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 89778 00014, 040-40020011. www. fortunecreditservices.com

HEALTH CARE

NUERO

మేద న్యూరో కేర్ మంచిర్యాల నందు ప్రతి ఆదివారం న్యూరో ఫిజీషియన్ డా॥ శరవణ్ కుమార్ దేవులపల్లి MD, DM (న్యూరో USA) గారు అందుబాటులో కలరు. తీవ్రమైన తలనొప్పి, వెన్నునొప్పి, మెడనొప్పి, శరీరంలో ఒక ప్రక్కకు లాగడం నరములకు సంబంధించిన అన్ని వ్యాధుల చికిత్స కొరకై సంప్ర: 73309 93507, 94946 16108.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

REAL ESTATE

FLAT FOR SALE

రూ. 50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ. 15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

PLOT FOR SALE

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

మంచిర్యాల్ పద్మశాలినగర్ Opp: SR Digital School దగ్గర 2 గుంటలు (47x47) గల open plot అమ్మబడును. నో బ్రోకర్స్. Cont: 99599 74125.

మంచిర్యాల లక్ష్మి టాకీస్ బైపాస్ రోడ్, లక్ష్మినగర్ Road No. 4 ఓపెన్ ప్లాట్ 1016 చ॥ గజాల ప్లాట్ అమ్మబడును. Contact: 98494 82700, 94415 20543.

మంచిర్యాల జిల్లాలో 100 ఫీట్స్ రోడ్డుకు అతి సమీపంలో గీతామందిర్ ఎదురుగా దొరగారిపల్లి రోడ్డుకు East-North, East-West, West-North ప్లాట్లు అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్. సెల్: 79896 66492.

మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు 2 1/2 km దూరంలో తక్కువ ధరకు Open Plots అమ్మబడును. Near Govt Model School & College, KGBV School, సర్వేచేయబడిన ప్రపోస్డ్ రాజీవ్ రహదారి (బైపాస్ రోడ్) సం॥ 80082 56555.

మంచిర్యాల మున్సిపాలిటీ రంగంపేట వందఫీట్లరోడ్‌కు ప్రక్కన ప్లాట్స్ కలవు గజం రూ॥ 7500 ఇండిపెండెంట్ ఇళ్ళకు అనుకూలం లక్ష్మిటాకీస్ నుండి 1.5 km దూరం కలదు. సెల్: 9440141215.

మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు అతి దగ్గరలో 200 చ॥ గజాల ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 93936 55316, 73866 70872.

SHOP FOR SALE

Fashion jewellers Stock with fully decorative furniture for sale in Mancherial. Cell No. 98855 84196.

LEASE/RENT

మంచిర్యాల బస్టాండ్ దగ్గర గీతాభవన్‌కు ఎదురుగా ఉన్న రోడ్డులో గల 1st & 2nd Floor గల బిల్డింగ్ లీజ్‌కి/ కిరాయికి ఇవ్వబడును. సంప్ర: Cell: 98663 60299, 96182 09936.

WANTED

ప్లాట్లు కొనబడును. హైదరాబాద్ నుండి విజయవాడ హైవేలో హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం లలో కొనబడును. నో బ్రోకర్స్. ఓన్లీ ఓనర్స్. Cell: 92471 40333.

TOLET

మంచిర్యాల గద్దెరాగడిలో శ్రీనివాస గార్డెన్స్ వెనుక గల శ్రీనివాసనగర్‌లో 12 గుంటల స్థలంలో 2 రూమ్స్ (12x15) బోర్ 2 వీలర్స్, 4 వీలర్స్ వెహికిల్ ఫైనాన్స్ గోదాముకు అద్దెకు ఇవ్వబడును. 98666 83654, 90304 15175.

మంచిర్యాల పట్టణంలో సాయిబాబా గుడి దగ్గర రోడ్డు ప్రక్కన బస్‌డిపో దగ్గర గల విశాలవమైన (1760 చ॥గజముల) 1, 2, 3 ఫ్లోర్లు భవంతి బ్యాంక్/ కళాశాల/ పాఠశాల/ ఆఫీస్‌లకు అద్దెకు లేదా లీజుకు ఇవ్వబడును. సెల్: 91543 93986, 94920 71143.

JOBS

Pallavi Model School, Mancherial. Require Degree Qualified E/M Lady Teachers with Good Communication Skills, Last Date for Receiving CV is 11/01/18. Cell: 87905 60307.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/-PM. ✆ 8919641609

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

మంచిర్యాల, కాగజ్‌నగర్ SONALIKA TRACTORS Showroomsలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Salary+ Incentive+ TA (15,000-20,000) వరకు వస్తుంది. సంప్ర॥ 79979 91406, 79979 91407.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

Hyd 5 స్టార్ హోటల్స్, ఫిలింఫంక్షన్ హాల్స్‌కి, పబ్స్‌కి, క్యాటరింగ్ బాయ్స్, సెక్యూరిటీగార్డ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 10,500 - 13,500/- రూం+ భోజనం ఫ్రీ. ✆ 7799275977

S.R.R. Motors T.V.S. షోరూం, ఆసిఫాబాద్ నందు పనిచేయుటకు Managers, Sales Executives మరియు Lady Receptionists కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Cell: 99897 91060.

State Bank of India Life Insurance మంచిర్యాలలో పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. అర్హత: 10th, Housewifes, Retired Employees, నిరుద్యోగులు. Cell: 91777 97713.

మంచిర్యాలలో TVS ఆటో షోరూం నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు మెకానిక్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + TA + Incentive. Cont: 96663 72000, 91771 84885.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

TV2 **తెలంగాణ** ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంఛార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

భైంసా ఏరియాలో ప్రముఖ సోలార్ పవర్ ప్లాంట్‌లో పనిచేయుటకు సె॥గార్డ్స్, సె॥సూపర్‌వైజర్స్ కావలెను. మంచి జీతం 040-27793360 / 9347556212

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

Hyd **కోఠిలో** లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

టేకు కర్ర అమ్మబడును. వైట్ టేకు కర్ర ఫీట్‌కు 1475/- మాత్రమే. ఫుల్ కలర్ టేకు కర్ర ఫీట్‌కు 2675/- మాత్రమే. సంప్ర: మంచిర్యాల్ మార్కెటింగ్ టింబర్ మర్చంట్. సెల్: 99894 90848.

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

TOURS & TRAVELS

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్యనాధ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 96663 88301 / 79811 34650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భూసర్వేను పకడ్బందీగా నిర్వహించండి: ఆర్డీఓ

ఉట్నూరు, న్యూస్‌టుడే: ఉట్నూరు డివిజన్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు భూప్రక్షాళన కార్యక్రమాలు నిర్వహించిన విధంగానే రెవెన్యూ, అటవీశాఖల ఆధ్వర్యంలో భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉట్నూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా రెవెన్యూ, అటవీశాఖ భూములలో ఎలాంటి వివాదాలు ఉన్నా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడీ రాజేందర్, ఎస్డీసీ రాయిసిడం చిత్రు, తహసీల్దార్లు విశ్వనాథ్, సంధ్యరాణి, సోము, శివరాజ్, ఎఫ్ఆర్వోలు రమేష్ రావు, మోయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సదస్సుల్లో పూర్తైన భూప్రక్షాళన వివరాలు

మండలం పేరు	సర్వేనంబర్ల సంఖ్య	ఉన్న భూమి (ఎకరాలు)
ఉట్నూరు	12,826	52,323
ఇంద్రవెల్లి	10,935	47,207
గాదిగూడ	9072	62,172
నార్నూరు	9751	48,129

పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులో కోత

క్వాలిటీ కంట్రోల్ ఈఈ

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా గిరిజన గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత పాటించకుండ చేసే గుత్తేదార్లను ఉపేక్షించమని, వారికి చెల్లించే బిల్లులో కోత విధిస్తామని ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్ స్వామి అన్నారు. శనివారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయం నుంచి మల్లాపూర్ వరకు గల ఒకటినర కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ రోడ్డు ను రూ. 84 లక్షలతో నిర్మాణం చేపట్టుతున్నామని గుర్తు చేశారు. పనుల ప్రారంభం నుంచి ముగిసే వరకు పనులను పరిశీలిస్తామని అన్నారు. ఆయన వెంట ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం డిప్యూటి ఈఈ జాదవ్ తానాజి, ఏఈఈ సుధాకర్‌లు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఈఈ శ్రీనివాస్‌స్వామి

'రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం'

ఉట్నూరు, న్యూస్‌టుడే: పత్తి పంటకు గులాబీ పురుగుసోకి పంటలు నష్టపోయినా, అప్పుల్లో కూర్కొపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని భాజపా కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి కొమ్ము రాంచందర్ విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని, రైతుల సంక్షేమాన్ని తెరాస ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం ఉట్నూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో పంటలు నష్టపోతున్న రైతులకు అక్కడి ప్రభుత్వాలు బోనస్ చెల్లిస్తూ ఆదుకుంటుండగా మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న నివారణ చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతు సమస్యలపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వచ్చేనెలలో రైతు పోరుగర్జనలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ కొండేరి రమేష్, నాయకులు గాలిశ్రీకాంత్, శేఖర్, గజానంద్, వెంకటేష్, బింగి రాజన్న, టాకూర్ సాయి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాజపా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

రోజువారీగా అర్జీల పరిశీలన!

(మొదటిపేజీ తరువాయి)

సంయుక్త పాలనాధికారిని చూపిస్తారు. సమస్య తీవ్రతను బట్టి పాలనాధికారిణికి పంపిస్తారు. ఆ అర్జీని పరిశీలిస్తారు. పాలనాధికారిణి ఆయాశాఖలకు తగు ఆదేశాలు ఇస్తూ అర్జీపై చేతిరాతతో అవసరమైన సూచనలు ఇస్తారు. అలా పాలనాధికారిణి వద్ద నుంచి వెళ్లిన అర్జీని స్కానింగ్ చేసి అప్పటికప్పుడే అంతర్జాలం ద్వారా ఆయా శాఖ అధికారికి చేరేలా చూస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ ఉద్యోగిని కేటాయించారు. గతంలో ఓ అర్జీని అందిస్తే ఆయాశాఖలకు చేరాలంటే మూడు, నాలుగురోజులు పట్టేది. పట్టించుకోకపోతే వారం గడిచినా ఆయా శాఖలకు చేరేది కాదు. పాలనాధికారిణి ప్రత్యేక చొరవతో ఏ రోజు అర్జీ అదే రోజున సంబంధిత శాఖకు వెళ్లేలా కార్యాచరణను రూపొందించారు. ఇందుకు అంతర్జాల సహకారంతో తక్షణంగా ఆయాశాఖలకు తగు ఆదేశాలు చేరేలా చర్యలు మొదలయ్యాయి. దీంతో ఆయా సమస్యలకు తక్షణ పరిష్కారం లభించే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



అర్జీని స్కానింగ్ చేస్తున్న పాలనాప్రాంగణ ఉద్యోగి అశోక్

ఛాంబరు ఎదుట సీసీ కెమెరాలు



పాలనాప్రాంగణంలోని పాలనాధికారిణి ఛాంబరు ముందు సీసీ కెమెరా ఏర్పాటుకు ఎలక్ట్రానిక్ విభాగం చర్యలు తీసుకుంటోంది. తన కోసం ఎవరూ వచ్చారు? ఎంతమంది వేచి చూస్తున్నారు? అనేది తెలుసుకుని లోనికి అనుమతించేలా సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని పాలనాధికారిణి ఇటీవల ఆయా విభాగ మేనేజరును ఆదేశించారు. పాలనాప్రాంగణం ఎదుట కూడా ఏం జరుగుతుందో.. తెలుసుకునేలా కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆందోళన జరిగినా.. తనను కలిసేందుకు వచ్చినా.. తన ఛాంబరులోని టెలివిజన్ తెరపై వీక్షించి తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోనున్నారు.

నిఘా నిర్వీర్యం..

(మొదటిపేజీ తరువాయి)

కొరత, కనీస సౌకర్యాలు లేక చెక్‌పోస్టుల తీరు అధ్వానంగా మారింది. దీంతో కలప స్మగ్లర్లకు అనుకూలంగా మారి యథేచ్ఛగా జిల్లాను దాటిస్తున్నారు. వందలాది అక్రమ కలప వాహనాలు పట్టుబడుతున్న అటవీ శాఖ తీరులో మార్పు కనిపించడంలేదు. చెక్‌పోస్టుల తీరును బలోపేతం చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. ఇటీవల ఇచ్చోడ మండలం మాన్కపూర్ చెక్‌పోస్టును స్మగ్లర్లు ధ్వంసం చేసి మరి సామగ్రిని ఎత్తుకెళ్లారంటే.. అటవీ అధికారుల బలహీనత ఏపాటిదో తెలిసిపోతుంది.

అంతా వసూళ్లమయం..

★ ఆదిలాబాద్ జిల్లాలోని బోరజ్, నిర్మల్ జిల్లాలోని భైంసా, కుమురం భీం జిల్లాలోని వాంకిడి ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద అటవీశాఖ అధికారుల తనిఖీ లేకుండాపోయింది. వాహనదారులే వచ్చి వాహనానికి రూ.200 నుంచి రూ.500 వరకు ముట్టజెప్పుతున్నారు. ఆ డబ్బులు తీసుకుని వాహనాలను పంపుతున్నారు. ఇక్కడి అధికారుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అక్రమంగా కలపను తరలిస్తున్నారు. ఆదిలాబాద్ సమీపంలోని దేవాపూర్ తనిఖీ కేంద్రం ఉన్నా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక్కడ కూడా డబ్బులు తీసుకుని వాహనాలను వదిలిపెడుతున్నారు.

★ కవ్వాల్ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే ఉట్నూర్ మండలం కొత్తగూడెం, జన్నారం మండలం తపాల్‌పూర్, కడెం మండలం పాండవాపూర్‌ల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వాహనాన్ని బట్టి రూ.200 నుంచి రూ.300 వరకు అనధికారికంగా వసూళ్లు చేసేవాళ్లు. కనీసం వాహనాల్లో సరకును తనిఖీ చేసే పరిస్థితులు లేవు. ఆ డబ్బులు ఇచ్చేసి అక్రమంగా కలప, అడవి జంతువుల మాంసాన్ని రవాణ సాగిస్తున్నారు. ఇటీవల తపాల్‌పూర్ తనిఖీ కేంద్రం వద్ద ఇప్పటి వరకు అనధికారికంగా సాగిన వసూళ్ల దందాను ఇప్పుడు అధికారిక వసూళ్లకు తెరలేపారు.

★ నిర్మల్‌కు ముందు చించోలి, ఆ తర్వాత సోన్ వద్ద గల చెక్‌పోస్టుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిర్మల్ జిల్లా సరిహద్దులో సోన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు దొంగలదోపిడీకి అడ్డాగా మారింది. ఇది అత్యంత కీలకమైన చెక్‌పోస్టు అయినప్పటికీ ప్రతి వాహనానికి రూ.500 వరకు వసూళ్లు చేస్తున్నారు. కనీసం వాహనంలో వెళ్లే సరకులను పరిశీలించే పరిస్థితి లేకుండాపోయింది.



కవ్వాల్ అభయారణ్యంలోకి ప్రవేశించే ముందు ఉన్న కొత్తగూడెం అటవీశాఖ చెక్‌పోస్టు

★ లక్సెట్టిపేట సమీపంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసినా అక్కడ నిఘా కరవైంది. రాత్రి సమయంలో అటువైపు వచ్చిన వాహనాలు కవ్వాల్ ప్రాంతం మీదుగా వెళ్లకుండా దారిమళ్లించాల్సి ఉంది. కానీ.. రాత్రివేళల్లో భారీ వాహనాలకు సైతం అనుమతి ఇస్తున్నారు. దీంతో పలు మార్లు అడవి జంతువులు వాహనాల ప్రమాదంలో పడి చనిపోతున్నాయి. ఇక్కడి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

★ చెక్‌పోస్టుల వద్ద డొల్లతనాన్ని ఆసరాగా చేసుకుని స్మగ్లర్లు మరింతగా రెచ్చిపోతున్నారు. నేరడిగొండలో జాతీయరహదారిపై గల మొండిగుట్ట, యిస్‌పూర్ చెక్‌పోస్టు వద్ద శాశ్వత రక్షణ గదులు లేవు. విద్యుత్ సమస్యలున్నాయి. నిఘా కోసం సీసీకెమెరాలు లేవు. హెచ్చరిక బోర్డులు లేవు. అక్కడ కేవలం ఇద్దర్ వాచర్‌లు మాత్రమే పనిచేస్తున్నారు. ఇక్కడ కూడా వాహనాన్ని బట్టి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు.

ఇక్కడ ఏవీ చెక్‌పోస్టులు..

★ మహారాష్ట్ర, తలమడుగు, తాంసీ మండలాల నుంచి అక్రమంగా కలప తరలిస్తున్నారు. ఆయా మండలాల్లో కోసాయి, ఉమ్రి, దేగామా, రత్నాపూర్, కుచలాపూర్, గిరిగాంల నుంచి అక్రమంగా కలప తరలిస్తున్నా.. ఏ ఒక్కచోటా చెక్‌పోస్టు ఏర్పాటు చేయలేదు. ఇది స్మగ్లర్లకు మరింతగా కలిసొచ్చింది.

చెక్‌పోస్టులు ధ్వంసం..

సిరికొండ, ఇచ్చోడ, పెంబీ మండలాల మధ్యన అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద అటవీ సిబ్బంది ఎవరు ఉండరు. కేవలం పేరుకే అక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇచ్చోడ మండలం మాన్కపూర్ వద్ద నూతనంగా చెక్‌పోస్టును కవ్వాల్ టైగర్‌జోన్ కింద ఏర్పాటు చేశారు. కలప స్మగ్లర్లు ఇటీవల ఆ చెక్‌పోస్టును ధ్వంసం చేసి గుడారం, మిగితా సామాగ్రిని ఎత్తుకెళ్లారు. అదే ఏరియాలో గస్తీ కాస్తున్న సిబ్బందిపై దాడులు జరిపారు.

చెక్‌పోస్టు ఎత్తివేత..

మహారాష్ట్ర సరిహదులోని బోథ్ మండలం ఘన్‌పూర్ వద్ద దశాబ్దాలుగా ఉన్న అటవీచెక్‌పోస్టును నాలుగేళ్ల క్రితం తొలగించారు. అటువైపు నుంచి దర్జాగా భైంసా మీదుగా నిజామాబాద్‌కు కలపను తరలిస్తున్నారు. చెక్‌పోస్టును ఎందుకు తొలగించడంతో అజ్జర్‌వజ్జర్ ఏరియాలో రూ.కోట్ల విలువైన కలపను స్మగ్లర్లు కొట్టేసి మైదానంలా మార్చేశారు. చెక్‌పోస్టు లేని కారణంగా గన్‌పూర్‌దాటిన తరువాత మహారాష్ట్ర సింగర్‌వాడీ మీదుగా భైంసా ఏరియాలోకి ప్రవేశించి కలప స్మగ్లర్లు నిజామాబాద్‌కు తక్కువ సమయంలో గుట్టు చప్పుడుకాకుండా దాటిస్తున్నారు.

కట్టుదిట్టమైన చర్యలు..

చెక్‌పోస్టుల బలహీనతల కారణంగానే స్మగ్లర్లు అడవుల్లోకి వెళ్లి చెట్లను నరికేసి రవాణ సాగిస్తున్నారు. ఉన్న వాటిల్లో అక్రమాలను అరికట్టి ప్రతిష్ఠం చేయడంతో పాటు.. అవసరమైన చోటా కొత్తగా ఏర్పాటు చేయాల్సిన అసరం ఉంది. పట్టపగలే డబ్బులు తీసుకుని వాహనాలను పంపుతున్న తనిఖీ కేంద్రాలపైన నిఘా పెట్టి వాటిని ప్రక్షాళన చేయాలి.

★ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలపైన గట్టి నిఘాను ఏర్పాటు చేయాలి. చెక్‌పోస్టులను త్వరితగతిన ఆధునీకరించాలి. శాశ్వత రక్షణగదులు, అక్కడ పూర్తిస్థాయి నియామకం, వారికి వసతులు, సోలార్ దీపాలు, సీసీకెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలతో చెక్‌పోస్టులను పటిష్ఠం చేయవచ్చు.

పగలు పేకాట.. చీకటి పడితే మందువిందులు

★ ఖానాపూర్ చెరువులో అసాంఘిక కార్యకలాపాలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఖానాపూర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. చెరువులో నీళ్లు తక్కువగా ఉండడంతో అందులోకి దిగి గట్టిగా ఉండి ఎండిన నేలపై పగటి వేళలలో పోకిరీలు పేకాట ఆడుతున్నారు. మరికొందరు చెరువు కట్ట మీద అడ్డా వేస్తున్నారు. మినిట్యాంక్ బండ్ కోసమని ఇటీవలే కిలోమీటర్‌కుపైగా పొడవున నూతనంగా నిర్మించిన చెరువు కట్ట పేకారాయుళ్లకు ఉపయోగపడుతోంది. పట్టపగలే జోరుగా పేకాట నడుస్తున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడ గుంపులు గుంపులుగా కూర్చొని ఉండడంతో కట్టమీదకు వెళ్లాలంటేనే మహిళలు జంకుతున్నారు. ఇక చీకటి పడిందంటే చాలు మందువిందులు మొదలవుతున్నాయి. కట్టనిర్మాణం పూర్తవ్వగానే చుట్టుపక్కల వాసులు అక్కడ నడకసాధన చేసేవారు. కానీ మందుబాబులు ఎక్కువవడంతో నడక సాధన నిలిపివేసినట్లు స్థానికులు వాపోతున్నారు.

వైభవంగా మహాలక్ష్మీ జాతర

తానూరు, న్యూస్‌టుడే: మండలంలోని మొగ్లి గ్రామంలో శనివారం జరిగిన జాతర, కుస్తీ పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలో ప్రతీ సంవత్సరం శ్రీమహాలక్ష్మీ దేవి ఉత్సవాల సందర్భంగా జాతరతో పాటు కుస్తీ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్నారులు ఆట వస్తువులు కొనడానికి ఉత్సాహం చూపించారు. చిన్న పిల్లలతో పాటు పెద్దలు సైతం రంగులరత్నం ఎక్కి కేరింతలు కొడుతూ సంబరపడ్డారు. కుస్తీ పోటీలను తిలకించడానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, మన్మాడ్, భోకర్, జాల్నా, ఔరంగాబాద్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందించారు. జాతరలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తానూర్ ఎస్సై గుడిపెల్లి రాజన్న గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లుకాబాయి, ఎంపీటీసీ సభ్యురాలు సోనాబాయి, మండల కో-ఆప్షన్ సభ్యుడు చంద్రకాంత్‌యదవ్, నాయకులు పుండ్లీక్, భీంరావుపటేల్, గ్రామస్థులు పాల్గొన్నారు.



జాతరతో సందడిగా మారిన మొగ్లి ప్రధాన రోడ్డు

ఇక అన్నదాతకు పెట్టుబడి సాయం

(మొదటిపేజీ తరువాయి)

ముందుగానే అంటే మే నెలలోనే పెట్టుబడి సాయం అందితే రైతులు దుక్కులతో పాటు విత్తుకోవడానికి అవసరమయ్యే విత్తనాలు కొనుగోలు చేసి పంట సాగు చేపట్టే అవకాశం ఉందని ప్రభుత్వం భావించింది. దీంతో ఈ ఏడాది మేనెల 15 నాటికి పెట్టుబడి సాయం అందించేందుకు చర్యలు చేపట్టింది. సాగు కంటే ముందే సాయమందితే రైతులకు మేలు జరుగుతుంది. సాగు విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తే... జిల్లాలో 1.29 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

ప్రత్యేక బడ్జెట్‌తో ప్రయోజనం

వ్యవసాయాభివృద్ధికి అమలు చేసే పలు పథకాలకు ప్రత్యేకంగా బడ్జెట్ రూపొందించాలని నిర్ణయించింది. గతంలో అనేక పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా, అవి విడుదలు చేయడం లేదు. దీంతో వ్యవసాయానికి ప్రత్యేకంగా బడ్జెట్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వం అమలు చేసే పలు వ్యవసాయ పథకాలకు సకాలంలో నిధులు విడుదల కావడం వల్ల రైతులు లబ్ధి పొందే వీలుంది. పెట్టుబడి సాయానికి అవసరమయ్యే నిధులతో పాటు, రాయితీలతో పలు పథకాల అమలు, పండించిన పంటలకు మద్దతు దక్కేందుకు వీలుగా కొంత నిధిని కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

సమన్వయ సమితుల ద్వారానే పంటల కొనుగోళ్లు

జిల్లా మొత్తంలో 509 రైతు సమితిలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఆదిలాబాద్ అర్బన్ పరిధిలో రైతులు లేకపోవడంతో ఏర్పాటు చేయలేదు. తర్వాత దస్నాపూర్‌లో ఒకటి, నార్నూర్ మండలంలో ఒకటి, రెండు గ్రామాలు లేకపోవడం వల్ల 507 గ్రామాల్లో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేశారు. గ్రామంలో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు సభ్యుడిగా ఉంటారు. అయితే సమితుల్లో 7,498 మంది సభ్యులు ఉన్నారు. గ్రామ రైతు సమన్వయ సమితిలో 15 మంది, మండల సమితుల్లో 24 మంది చొప్పున సమన్వయ కర్తలను నియమించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సమితిలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యంతో పాటు మూడోవంతు మహిళలను చేర్చారు. పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల్లో రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు సైతం పొందలేక పోతున్నారు. రైతుల చేతికి ఉత్పత్తులు వచ్చే సరికి తగ్గుతున్న ధరలు, అవి వ్యాపారుల వద్దకు చేరుకునే సరికి పెరిగిపోతున్నాయి. మార్కెట్ మాయజాలంలో చిక్కుకొని రైతులు ఏటా నష్టపోతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకుఈ ఏడాది నుంచి సమన్వయ సమితుల ద్వారానే పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన పంట వల్ల ఆయా సమితులు నష్టపోతే ఆ నష్టాన్ని ప్రభుత్వం భరించేలా బడ్జెట్‌లో కొన్ని నిధులు కేటాయిస్తోంది.


తల్లిదండ్రులతో కలిసి పత్తి ఏరే పనిలో నానుబాయి

నానుబాయిని ప్రోత్సహిద్దాం..
థాయిలాండ్ పంపిద్దాం..

- అంతర్జాతీయ ఖ్యాతి.. దిక్కుతోచని పరిస్థితి
- ఆర్థిక ఇబ్బందుల్లో యోగా ఆణిముత్యం

తాండూరు, న్యూస్‌టుడే

చదువైనా, ఆటలైనా, మరేదైనా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలంటే అది ఘనకీర్తే.. ఇలాంటి ఘనతను సాధించింది ఈ మారుమూల గ్రామానికి చెందిన బాలిక.. తనలోని ప్రతిభను, సహజత్వాన్ని గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణలో మెరికలా తయారై పతకాలు సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది ఈ విద్యార్థిని.. అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు ఆ ఆణిముత్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుపడుతున్నాయి. ఈనెల 13 నుంచి థాయిలాండ్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన భీమిని మండలం మామిడి గూడ బాలిక రాకిరే నానుబాయి పరిస్థితిపై ప్రత్యేక కథనం..

భీమిని సర్కారు బడిలో తొమ్మిదో తరగతి చదువుతున్న నానుబాయి స్వగ్రామం మామిడిగూడెం.. భీమిని మండల కేంద్రం నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈగ్రామం నుంచి రోజూ నడిచి వస్తూ చదువుకుంటోంది. లచ్చుమేర, చంద్రుబాయి దంపతుల ఐదుగురు సంతానంలో నానుబాయి చివరి అమ్మాయి. తల్లిదండ్రులతో పాటు నానుబాయి కూడా బడి లేని రోజుల్లో కూలీ పనులకు వెళ్తుంది. అటు చదువులోనూ రాణిస్తూ, మరోవైపు యోగా విద్యపై తన మక్కువను ప్రదర్శించింది. నానుబాయిలో ఉన్న సహజమైన ప్రతిభ యోగా విద్యకు తగ్గట్టుగా ఉందని గుర్తించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి గత రెండేళ్లుగా నానుబాయికి యోగాలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లా, జోనల్ స్థాయిల్లో ప్రదర్శనలు చేసిన నానుబాయి.. తన ఆసక్తితో యోగాలో అద్భుతాలు చేసే విధంగా కృషి చేసింది. 2017లో యోగా అథారిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మంచి సత్తా చాటి ఏకంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. గతేడాది సెప్టెంబరులో నాసిక్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో 10 - 15 ఏళ్ల వయసు విభాగంలో అసాధారణ ప్రదర్శనతో బంగారు పతకం సాధించడమే కాకుండా అంతర్జాతీయ పోటీలకు కూడా ఎంపికైంది. ఈనెల 13 నుంచి థాయిలాండ్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ పోటీల్లో నానుబాయి పాల్గొనాల్సి ఉంది..


యోగా పోటీల్లో నానుబాయి ప్రదర్శన

ప్రోత్సహిస్తే అంతర్జాతీయ వేదికపై..

నానుబాయికి విమానం ఎక్కాలంటే ఆర్థిక పరిస్థితులు అడ్డు వస్తున్నాయి. థాయిలాండ్ వెళ్లాలంటే విమానం ఖర్చే రూ. 30 వేల వరకు ఉంటుంది. అక్కడ, ఇక్కడ ఇతర రవాణా ఖర్చులు మరో రూ. 10వేల వరకు ఉంటాయి. యోగా దుస్తులు, ఇతరత్రా వీటన్నింటితో కలిపి మొత్తం రూ. 70వేల వరకు నానుబాయికి ఖర్చు అవుతోంది. అంతర్జాతీయ పోటీలు 13 నుంచి ప్రారంభమవుతుండగా ఈనెల 12న నానుబాయి విమానం ఎక్కాలి. ఎక్కాలంటే ఆమెకు అండగా నిలిచే దాతలు, ఔదార్యులు కావాలి. ఇప్పటికే మామిడిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇద్దరు కలిసి రూ. ఐదువేలు ఆమెకు అందజేశారు. క్రీడాభిమానులు, సహృదయులు స్పందిస్తే మారుమూల భీమిని మండలానికి చెందిన ఈపేద బాలిక అంతర్జాతీయ వేదికపై సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంది. లేదంటే పేదరికం కారణంగా ప్రతిభ ఇక్కడితోనే ఆగనుంది.



అడ్డంకిగా కటిక పేదరికం..

పేద కుటుంబానికి చెందిన నానుబాయి పాఠశాలలోనే సాయంత్రం సమయంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు నానుబాయి వెళ్లడానికి ఎన్నో కష్టాలను అధిగమించాల్సి వచ్చింది. యోగా పోటీల్లో నిర్ణేతలు చూసి మార్కులు ఇచ్చే వాటిలో యోగా దుస్తులు కూడా ఉంటాయి. మానసిక, శారీరక పరిస్థితులతో పాటు ముఖ కవళికలకు కూడా మార్కులు సాధించడం ఎంతో ముఖ్యం.. అయితే నానుబాయికి యోగా దుస్తులు కూడా లేని పరిస్థితిలోనే పతకాలు సాధించి ప్రశంసలందుకుంటోంది. పోటీలు నిర్వహించే ప్రాంతాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు తన సొంత ఖర్చులతో తీసుకెళ్లి, ఇతర యోగా క్రీడాకారులు, సీనియర్ల వద్ద దుస్తులు అడిగి నానుబాయికి ఇచ్చి పోటీల్లో దించేవారు.

ఎలా వెళ్తావమ్మా అని అడిగితే..

థాయిలాండ్‌కు ఎలా వెళ్తావమ్మా అని నానుబాయిని మామిడిగూడెం వెళ్లి 'న్యూస్‌టుడే' పలకరించినప్పుడు ఆమె ముఖంలో చిరునవ్వులే కనిపించాయి. ఆ సమయంలో ఆమె పాఠశాల నుంచి వచ్చి తల్లిదండ్రులతో కలిసి పత్తి ఏరే పనిలో కనిపించింది. "డబ్బులుంటే వెళ్తా సార్.. మా సార్ డబ్బులు ఎలాగైనా ఇప్పిస్తానని చెప్పాడు. విమానం ఎక్కి వెళ్లాలి అని చెప్పారు." అంటూ నవ్వుతూ చెప్పింది. అయితే ఆర్థిక ఇబ్బందులు ఇలా ఉంటాయని ఆ పసి వయసుకు తెలిసినట్టుగా కనిపించలేదు. అంతర్జాతీయ పోటీల ఘనత కూడా ఆమెకు పూర్తిగా తెలియదు. "నానుబాయి వెళ్లాల్సిన తేదీ సమీపిస్తోంది. ఇప్పటి వరకైతే డబ్బులు జమ కాలేదు. అంతర్జాతీయ పోటీలకు వచ్చిన అవకాశం వదులుకుంటే మరోసారి ఇంతటి అవకాశం రాదేమో.. మండలంతో పాటు ఇతరులను కూడా సంప్రదించి పరిస్థితిని చెబుతున్నాను." అంటూ నానుబాయి శిక్షకుడు సాంబమూర్తి తెలిపారు.

యాప్‌ల యుగం...
అతివలకు అభయం



- చరవాణుల్లో ప్రత్యేకమైన మహిళల యాప్‌లు
- ఉపయోగకరంగా ఉండటంతో విరివిగా వాడకం

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే

సమాజం ఆధునికత వైపు అడుగులు వేస్తోంది. అందులో సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. వృత్తిరీత్యా, చదువులు, ఉన్నత ఉద్యోగాలు ఇలా అన్ని రంగాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటుంది. సమాజంలో సగభాగమైన వారికి భద్రత ప్రస్తుత పరిస్థితుల్లో క్లిష్టంగా మారుతోంది. వారి భద్రతను వారే చూసుకునేలా కొంగొత్త యాప్‌లు అందుబాటులో ఉంటున్నాయి. దీని కోసం ఏదైనా కొత్తగా చేయాలనే తపనతో ప్రభుత్వాలు, ప్రైవేటు వ్యక్తులు వినూత్నమైన ఆలోచన సరళితో సరికొత్త యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

మహిళల భద్రతతో పాటు వారి ఆరోగ్యం, అందం, వస్త్రధారణ, ఇంటి అలంకరణ తదితరాలు అంతర్జాలంలోని వెబ్‌సైట్లలో అందుబాటులో ఉండగా ప్రస్తుతం చరవాణుల్లోకి యాప్‌ల రూపంలో వచ్చి చేరుతున్నాయి. మహిళల కోసం అందుబాటులో ఉన్న వివిధ యాప్‌లను తెలియజేస్తూ... వాటి ద్వారా ఉపయోగాలను వివరిస్తూ న్యూస్‌టుడే కథనం....

★ ఉమ్మడి జిల్లాలో 27.41 లక్షల జనాభా ఉంది. ఇందులో 1.14లక్షల మంది యువతులు, మహిళలు ఉన్నారు. ఇందులో చరవాణులు ఉపయోగిస్తున్న వారు 54 వేల మంది ఉండగా ఇందులో 14 వేల మంది అండ్రాయిడ్ చరవాణిలను ఉపయోగిస్తున్నారని నెట్ వర్క్ సంస్థల అంచనా....మన జిల్లాలోని యువతులు మహిళలు అండ్రాయిడ్ చరవాణిల ద్వారా వివిధ యాప్‌లను ఉపయోగించుకుంటూ ప్రయోజనం పొందుతున్నారు.


ఆరోగ్య భద్రత కోసం..

ప్రస్తుత బిజీ జీవితంలో ఆరోగ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయి. చేసే పని, అందులో ఉండే ఒత్తిడులను తట్టుకొని విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న అతివలు అధికంగా ఉంటున్నారు. దీంతో ఆనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యత నుంచి బయటపడేందుకు ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకమైన యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లు ఉపయోగించి ఆరోగ్యం కాపాడుకోవడానికి కావాల్సిన సూచనలు, సలహాలు తీసుకొని వాటిని పాటిస్తే ఉపయుక్తంగా ఉంటుంది. ఉమెన్ హెల్త్ డైరీ పేరుతో యాప్ అందుబాటులో ఉంది. మానసిక రుగ్మతలు, ఇతర సమస్యలు, ఇలా అన్నిటికీ ఈ యాప్‌లో పరిష్కారం లభిస్తుంది.

శిరోజాల రక్షణ...

కేశ సంరక్షణ కోసం ప్రత్యేకమైన సమయం కేటాయిస్తుంటారు. మహిళలు దీని కోసం ప్రత్యేకమైన షాంపులు, సబ్బులు ఉపయోగిస్తూ కాపాడుకుంటున్నారు. కేశ సంరక్షణ కోసం న్యూహెయిర్ స్టైల్ యాప్ అందుబాటులో ఉంది. ఇందులో కేశ సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, వివిధ రూపాల్లో శిరోజాలను ఏ విధంగా అమర్చుకునే టిప్స్, విపణిలో వచ్చే మార్పులను గుర్తించి దానికి అనుగుణంగా వాడుకునే అవకాశం ఉంటుంది.

రక్షణ కోసం యాప్‌లు...



ఆపద సమయాల్లో, రాత్రుల్లో మహిళలు, యువతులు వెళ్లే పరిస్థితి ఉంటే కచ్చితంగా రక్షణకు సంబంధించిన యాప్‌లు అందుబాటులో ఉంచుకోవాలి. వెళ్లే సమయంలో ఆపదత, విపత్కర పరిస్థితులు ఉంటే ఆ యాప్‌లనుఆన్‌చేసి ఉపయోగిస్తే చాలు వారు ఎక్కడ ఉన్నారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారనే విషయాలను ఇతరులకు(పోలీసులకు) తెలియజేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీంతో వారిని చేరుకోవడానికి పోలీసులకు, ఇతరులకు సులువుగా తెలియజేయవచ్చు. మహిళల భద్రతకు సంబంధించిన నిర్భయ, రక్ష, ఉమెన్ సేఫ్టీ తదితర రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిని అండ్రాయిడ్ చరవాణుల్లో డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యాప్‌లో ఇచ్చిన సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఉపయోగిస్తే ఒంటరిగా వెళ్లే సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు. దీంతో పాటుగా మహిళలపై ఏ ప్రాంతంలో అధికంగా దాడులు జరుగుతున్నాయో గుర్తించేందుకు వీలు కలగడంతో పాటు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసే అవకాశం పోలీసులకు ఉంటుంది.




ఇంటి అలంకరణకు...

ఇంటి అలంకరణలో మహిళల పాత్ర ఎంత కీలకమో ఇంటిని అందంగా తీర్చిదిద్దడంలో వారికి వారే సాటి.. సరికొత్త ఆలోచనలతో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా సరికొత్తగా ఇంటిని అలంకరణ చేస్తుంటారు. ప్రస్తుత తరుణంలో ఇంటిని అలంకరించడం మరింత సులువయింది. ఇంటి అలంకరణ కోసం వేరుగా ఆలోచన చేయాల్సిన పని లేకుండా పోయింది. ఇంటి అలంకరణ కోసం ప్రత్యేకమైన ఇంటీరియల్ డిజైన్ యాప్ అందుబాటులో ఉంది, ఏ గదిని ఏవిధంగా అలంకరించాలి. విదేశాలు, రిసార్ట్స్ వంటి స్థలాల్లో ఉన్న భవంతుల్లో ఏ విధంగా అలంకరణ ఉంది వంటి శైలిని ఈ యాప్ కళ్లకు కట్టినట్లు చూపుతోంది.



అలంకరణకు సూచనలు...

అతివల సౌందర్యానికి బ్యూటీ టిప్స్ అనే యాప్ అందుబాటులో ఉంది. ప్రస్తుత బిజీ జీవనంలో కారణంగా అందం పాడవుతోందని అనేక మంది అతివలు బాధపడిపోతున్నారు. వీరి బాధను దూరం చేసేందుకు ప్రత్యేకమైన యాప్ బ్యూటీ టిప్ అందుబాటులో ఉంది. అందం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను వివరిస్తూ చక్కటి సూచనలు, సలహాలు తెలుసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా ఏర్పడుతోంది.



వేడుకల కోసం..

వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించేందుకు అతివలు మేకప్ అవుతారు. ఇందులో ముఖ్యంగా వివాహాలు చేసుకునే వారైతే మరీ గంటల తరబడి మేకప్ వేసుకుంటుంటారు. ఈ కష్టాలన్నింటికి చెక్ పెట్టేందుకు సరికొత్త యూక్యామ్ మేకప్ యాప్ అందుబాటులో ఉంది. ఈ యాప్ ద్వారా ఆధునాతన అలంకరణకు పెద్దపీట వేయవచ్చు



ఎంతో ఉపయుక్తం...

- శిరిషా, షీ టీం ఇన్చార్జి

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు అండ్రాయిడ్ చరవాణులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు వృత్తిరీత్యా చదువులు, వివిధ పనుల నిమిత్తం రాత్రుల్లో బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని దూరం చేసేందుకు చరవాణుల్లో మహిళల రక్షణకు సంబంధించిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగిస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఎవరి భద్రత వారే చూసుకునేందుకు ఈ యాప్‌లు దోహదపడుతున్నాయి.

పోటాపోటీగా యాప్‌లు...

- ఫాతిమా, కాసిపేట ఉపాధ్యాయురాలు

వివిధ సంస్థలు మహిళలకు ఎంతో ఉపయోగపడే విధంగా పలు రకాల యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకురావడం బాగుంది. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఈ యాప్‌ల ద్వారా వాటిని అధిగమించే అవకాశం ఉంది. మహిళల రక్షణకు సంబంధించిన యాప్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలి.


వ్యవసాయ పరికరంతో విద్యార్థులు చిత్రంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు

భిన్న ఆలోచనకు రూపం..
కొత్త వ్యవసాయ పరికరం

- ఆవిష్కరించిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు
- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..

ఉట్నూరు, న్యూస్‌టుడే

'విజేతలు భిన్నమైన పనులు చేయరు. కానీ చేసే పనినే ఇతరులకన్నా కాస్త భిన్నంగా చేస్తారు'- అన్న నానుడిని నిజం చేసి చూపించారు ఉట్నూరు-లాల్‌టెక్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు. తమ మదిలో మెదిలిన ఓ వినూత్న ఆలోచనకు రూపకల్పన చేసి కొత్త వ్యవసాయ పరికరాన్ని కనుగొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పనిచేసే ఈ సాధనం ఇప్పటికే జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన పోటీలలో మొదటి బహుమతిని సాధించింది. తాజాగా సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సృజన ప్రదర్శన పోటీలకు ఎంపికైంది. ఆ పరికరం పనితీరుపై ప్రత్యేక కథనం.

లావుడ్యా శేఖర్ లాల్‌టెక్డి పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఒకసారి యుట్యూబ్‌లో పొలాల్లో పురుగుల మందును పిచికారీ చేసే వ్యవసాయ పరికరాన్ని చూశాడు. ఈ విషయాన్ని తనతోపాటు చదువుతున్న ధారవత్ సురేందర్, మునావత్ అరుణ్‌కుమార్, గోపతి సాయికృష్ణల దృష్టికి తీసుకెళ్లాడు. భారీగా ఉన్న ఆ పరికరం ఉపయోగించడానికి కష్టంగా ఉండడమే కాకుండా దాని ఖర్చు ఎక్కువగా ఉందని గ్రహించారు. దీంతో వారు తక్కువ ఖర్చు, బాగా పనిచేసే కొత్త పరికరం తయారుచేయాలని సంకల్పించారు. తమ అధ్యాపకుడు మురళీ, కళాశాల ప్రిన్సిపల్ అనిల్ చౌహాన్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. వారు స్పందించి సృజనా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఇన్‌స్ట్రక్టర్ రవీందర్ సహకారంతో కొత్త పరికరం తయారుచేసి విజయం సాధించి అబ్బురపర్చారు.

ఇదే ఆ పరికరం..

పురుగుల బెడద నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు పురుగుల మందు పిచికారీ చేయడానికి, కలుపు మొక్కలను తొలగించడానికి, ఎరువుల బస్తాలను చేనుగట్టు వరకు మోసుకెళ్లడానికి ఉపయోగపడే విధంగా కొత్త వ్యవసాయ పరికరాన్ని విద్యార్థులు తయారు చేశారు. దానికి 'ఆగ్రో మల్టీపర్పస్ డివైస్' అనే నామకరణం చేశారు. దీని తయారీకి మొత్తం రూ.ఐదు వేలు ఖర్చు అవుతోందని విద్యార్థులు వివరించారు. అంగుళం మందంతో సుమారు 8 కిలోల బరువుతో కూడిన ఇనుప జీఐ కడ్డీలతో కూడిన పైపును తీసుకొని వెల్డర్ సహాయంతో చిత్రంలో చూయించిన ఆకారంలో చిన్న సైకిల్ చక్రం, చైనును అమర్చారు. దానికి ప్లాస్టిక్ డబ్బాను అనుసంధానం చేయడంతోపాటు చేనులో సాగులో ఉన్న పంటకు ఒకసారి నాలుగు వరుసల్లో మందును పిచికారీ చేసేలా నాలుగు పరికరాలను బిగించారు. కలుపు మొక్కలను తొలగించేందుకు, దున్నడానికి ఉపయోగించేందుకు ఇనుపకడ్డీలతో నాగలిని బిగించారు. ముందు, వెనకకు నెట్టుతూ బలప్రయోగం చేయడంతో చక్రం తిరిగి ఉత్పత్తి అయ్యే శక్తి సహాయంతో డబ్బాలోని మందు పిచికారీ అవుతోంది.

పని చేస్తోందిలా..



ఈ వ్యవసాయ పరికరాన్ని ఉపయోగించి పంటలకు నాశం చేసే పురుగుల మందును ఒకేసారి నాలుగు వరుసల్లో పిచికారీ చేస్తోంది. కలుపు మొక్కలను తొలగించడంతోపాటు చిన్ననాగలి సహాయంతో విత్తనం నాటిన తరువాత పెరిగే గడ్డిని తొలగించొచ్చు. రెండు ఎరువుల బస్తాలను ఈ యంత్రం సహాయంతో పంట చేనుగట్టువరకు తీసుకెళ్లవచ్చును. విద్యుత్తు అవసరం లేకుండా తక్కువ ఖర్చుతో ఈ పరికరం పని చేస్తోంది.

ప్రతిభకు గుర్తింపు..

విద్యార్థులు రూపొందించిన కొత్త వ్యవసాయ పరికరం గతనెల 29న బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన సృజన ప్రదర్శన పోటీల్లో మొదటి బహుమతిని సాధించడంతోపాటు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. వినూత్న ఆలోచనతో రూపొందించిన ఈ పరికరం బాగుందని అధికారులు ప్రశంసించడమే కాదు విద్యార్థులను అభినందించారని కళాశాల ప్రిన్సిపల్ అనిల్‌చౌహాన్ తెలిపారు.

పసిప్రాయం.. ప్రతిభ అబ్బురం..

ఎవరిలో ఏలాంటి ప్రతిభ దాగిఉంటుందో ఎవరికి తెలుసు.. గుర్తించి వెలికి తీస్తే తప్ప.. ఈచిన్నారిని చూడండి.. యోగాసనాలు ఎలా సునాయాసంగా వేస్తుందో చూశారా.. చిన్నారి పేరు నికోడె సరోజన. భీమిని మండలం మామడిగూడ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది. ఎలాంటి శిక్షణ లేకుండా తనలోని సహజత్వంతో కష్టమైన ఆసనాలను సైతం నవ్వుతూ అలవోకగా ప్రదర్శిస్తోంది. ఎనిమిదేళ్ల ప్రాయంలోనే కష్ట సాధ్యమైన యోగాసనాలను ఇలా అడిగిన వెంటనే ప్రదర్శన చేస్తోంది. మామిడిగూడకు న్యూస్‌టుడే వెళ్లిన సందర్భంలో ఈచిన్నారి పాఠశాలలో ఆడుతూ, పాడుతూ సరదాగా చేసిన ప్రదర్శన ఇది.. ఇలాంటి వారిని గుర్తించి ప్రోత్సహిస్తే గర్వపడే క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి.

- న్యూస్‌టుడే, తాండూరు






పచ్చగా కనువిందు చేస్తున్న మొక్కలు

ఉద్యానవనం కాదు.. ఆశ్రమం..

- ఆహ్లాద వాతావరణంలో విద్యాబోధన
- ప్రతి ఒక్కరూ పర్యావరణ ప్రేమికులే..

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే

అందమైన పూల మొక్కలు..పచ్చగా కనువిందు చేసే విధంగా పెరుగుతున్న మొక్కలతో ఉద్యానాన్ని తలపిస్తోంది. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల చూడటానికి లోపలికి అడుగు పెట్టగానే పచ్చందాలు చూపరులకు ఆహ్లాదాన్ని పంచిపెడుతున్నాయి. ఈ పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న బాలికలు మొక్కలను దత్తత తీసుకొని రక్షించుతున్నారు. దీంతో ఆహ్లాదకరమైన వాతావరణం చుట్టు రక్షణ గోడతో బయటకు ఇంద్రభవనంలా కనిపిస్తోంది. రంగు ఇక్కడ నెలకొనిఉంది. అందమైన పూల మొక్కలు, చెట్లు కనువిందు చేస్తున్నాయి.

విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ

విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యం ఇస్తున్నారు. మొక్కలను పెంచుటకు తగిన చర్యలు తీసుకుంటు సంరక్షిస్తున్నారు. ఆశ్రమంలోని అన్ని తరగతుల బాలికలు మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను పెంచుతున్నారు. ప్రతి రోజు ఆరగంట పాటు ఆశ్రమంలో స్వచ్ఛ భారత్‌ను నిర్వహిస్తున్నారు.


బాలికలు పెంచుతున్న పూల మొక్కలు

మొక్కలను దత్తత తీసుకున్నాం..

- పంచపుల, 6వ తరగతి

ఆశ్రమంలో విద్యను అభ్యసిస్తున్న మొక్కలను దత్తత తీసుకున్నాం. రోజూ మొక్కలకు నీళ్లు పోస్తున్నాం. మొక్క చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తాం.



నిత్యం పర్యవేక్షణ చేస్తున్నాం..

- విజయలక్ష్మి, పంచపుల 5వ తరగతి

ప్రతిరోజు సాయంకాలం దత్తత తీసుకున్న మొక్కలను పరిరక్షించుతున్నాం. మొక్కలకు నీళ్లు పట్టుతూ, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నాం.



యువతను చైతన్యపర్చేందుకే అవగాహన కార్యక్రమం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేడు కార్యశాల ★ సాయి వైకుంఠ ట్రస్టు ఛైర్మన్ డా.రవికిరణ్‌యాదవ్

శాంతినగర్, న్యూస్‌టుడే: ఎంతో మంది యువత ఉన్నతచదువులు చదివి ఉద్యోగాల కోసం వేచి ఉన్నారని వారిని చైతన్యపర్చి వారి నైపుణ్యాన్ని బట్టి సరైన మార్గం చూపించేందుకు ఆదివారం అవగాహన కార్యక్రమం (వర్క్‌షాప్) నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సినీనిర్మాత, సాయి వైకుంఠ ట్రస్టు ఛైర్మన్ డా. రవికిరణ్‌యాదవ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని యాదవసంఘ భవనంలో యాదవ సంఘం జిల్లా నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఈవిషయాన్ని వెల్లడించారు. ఆదివారం ఆదిలాబాద్ మండలం మావల గ్రామంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్స్‌లో సాయి వైకుంఠ ట్రస్టు, జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఆదిలాబాద్‌తో పాటు నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం(ఆసిఫాబాద్) జిల్లాలకు చెందిన యువత, విద్యావంతులు సుమారు వెయ్యి మంది హాజరవుతున్నారన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సాగే ఈకార్యక్రమానికి హైదరాబాద్ నుంచి ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యుడు సింహాద్రి, సహాయ ఆచార్యులు డా. పుల్లారావు, రాము, అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎల్లన్న, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిరంజన్‌లు ముఖ్యఅతిథులుగా విచ్చేసి తమ ప్రసంగాలతో యువతను, విద్యావంతులను చైతన్యపరుస్తారన్నారు. కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘువీర్‌యాదవ్, గౌరవ అధ్యక్షుడు నారాయణయాదవ్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్రా నవీన్‌యాదవ్, కావటి రమేశ్‌యాదవ్, అస్త్ర రమేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయి వైకుంఠ ట్రస్టు ఛైర్మన్ రవికిరణ్‌యాదవ్

'దుండగులను శిక్షించాలి'





నార్నూర్ మార్కెట్ బంద్ దృశ్యం; అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

నార్నూర్, న్యూస్‌టుడే : జనవరి ఒకటిన మహారాష్ట్రలోని బీమా కోరేగాంవ్ స్తూపం వద్ద నివాళులు అర్పించేందుకు వెళ్లిన ఓ దళితులపై దాడి చేసిన అగ్రవర్ణ దుండగులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత గిరిజన సంఘం జిల్లా నాయకుడు బి.గజానంద్‌నాయక్ డిమాండు చేశారు. ఆయన శనివారం మండల కేంద్రంలో దళిత గిరిజన సంఘాల వారు నిర్వహించిన బంద్, నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పీష్వాల రాజ్యం లేకపోయినప్పటికీ స్వాతంత్ర్య భారతంలో వారి పెత్తనం ఇంకా కొనసాగుతుందని ఆయన దుయ్యబట్టారు. దళితులను హిందువులుగానే పరిగణిస్తారు కానీ హిందువుల మందిరాల్లో నేటికీ ప్రవేశాలు లేనప్పుడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లా అని ఆయన ప్రశ్నించారు. డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ కల్పించిన సమాన హక్కు, సమాన న్యాయం ఎవరికి దక్కుతున్నదో కేంద్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతియుతంగా మార్కెట్ బందు నిర్వహించిన సమాజానికి, సహకరించిన వ్యాపారులకు, మండల ప్రజలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన వంటావార్పు కార్యక్రమంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ మార్షల్‌లు చంద్రశేఖర్ లోఖండే, విద్వాన్ దుత్‌రాజ్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చాలూర్కర్ ప్రశాంత్, కేశవ్‌రావు దుర్గే, కర్మన్‌కర్ సిద్ధార్థ్, అనిల్ మస్కే, కేశవ్ మస్కే, సునీల్ చాలూర్కర్, లార్డ్‌బుద్ధా యువత దిలీప్ చాలూర్కర్, గౌతం కర్మన్‌కర్, బాపూరావ్ ఝాడే, సంజీవ్ ఝాడే, దేవాజీ మహాత్మే, కొత్తపల్లి, ధుప్పాపూర్, భీంపూర్, గుండాల గ్రామాల దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మదన్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఉపేంద్రశర్మ

సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

బాసర,న్యూస్‌టుడే: నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అర్చక సమాఖ్య కార్యవర్గాన్ని శనివారం బాసరలో ఎన్నుకున్నారు. ఇరుజిల్లాల అధ్యక్షునిగా బాసర ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న దీక్షిత్ మదన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా గణేష్ సావల్కర్, ప్రధాన కార్యదర్శిగా మురళి శ్రోతి ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మదన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అర్చక సంక్షేమ పథకాలను జిల్లాలోని అర్చకులందరికి అదేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



బయటపడ్డ నకిలీ పురుగుల మందు వ్యవహారం

ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలోని దస్నాపూర్‌లో ఓ గోదాంలో నర్మదా పెస్టిసైడ్స్ కెమికల్ పేరిట నకిలీ పురుగుల మందుల తయారవుతున్నట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. రూ.19 లక్షల సరకులను సీజ్ చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేశారు. నకిలీ పురుగుల మందుల సూత్రదారిపై కేసునమోదు చేసినట్లు మావల ఏవో సంధ్యారాణి తెలిపారు. **– ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే**

(వివరాలు ప్రధాన సంచికలో)

నాయీబ్రాహ్మణ జిల్లా సంఘం కమిటీ ఎన్నిక



ఎన్నికైన జిల్లా సంఘం నాయకులకు పూలమాలలు వేసి సన్మానించిన దృశ్యం

శాంతినగర్, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణ జిల్లా సంఘం నాయకులను శనివారం ఎన్నుకున్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో జిల్లాలోని 18 మండలాల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమక్షంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా బిక్నెవార్ అంజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మందపెల్లి శ్రీనివాస్, కోశాధికారిగా విష్ణుభక్తుల మురళీధర్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు పూలమాలలు వేసి సన్మానించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను నాయీబ్రాహ్మణులకు అందించి వారి ఆర్థికబలోపేతానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేర్లవార్ రవీందర్, లింగంపల్లి రాములు, 18మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో క్రీడాపోటీలు ప్రారంభం

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విభాగ్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు కూడా అవసరమేనని తెలిపారు. శిశుమందిరాలు సంస్కృతికి నిలయాలుగా ఉన్నాయని వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు దేవిదాస్‌దేశ్‌పాండే, ప్రధానాచార్యులు తుర్లపాటి రాజశేఖర్, సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు చెన్నాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

శబరిమలకు తరలిన అయ్యప్ప భక్తులు

శరణుఘోషతో మార్మోగిన అయ్యప్ప ఆలయం

ఆదిలాబాద్ సాంస్కృతికం: మండల దీక్షలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన అయ్యప్ప భక్తులు దీక్షాకాలం ముగియడంతో శబరిమల యాత్రకు పయనమయ్యారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని బెల్లూరి అయ్యప్పస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయం ప్రధాన అర్చకుడు దామోదర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అభిషేకం, అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షాధారులకు విడతల వారీగా ఇరుముడి కట్టారు. అయ్యప్ప దీక్షాధారులు కుటుంబ సభ్యులు భారీగా తరలిరావడతో ఆలయం సందడిగా మారింది. శరణుఘోషతో మార్మోగింది. మధ్యాహ్నం అన్నదానం(బిక్ష) స్వీకరించిన అనంతరం అయ్యప్ప దీక్షాధారులు ప్రత్యేక వాహనాల్లో శబరిమలకు తరలివెళ్లారు.



ఇరుముడి కడుతున్న దామోదర్ గురుస్వామి

విద్యుదాఘాతానికి యువకుడి మృతి

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన గుగ్గే నగేష్ (17) విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలిలా.. శనివారం ఉదయం యాసంగిలో గోధుమ పంటకు సాగునీరు అందించేందుకు చేనుకు వెళ్లారని, అక్కడ బావిలో విద్యుత్తు మోటారు సాగునీరు తీసుకోవడం లేదని, బావిలోకి దిగిన వెంటనే విద్యుదాఘాతం వచ్చినట్లు, అదే సమయంలో అక్కడికి అక్కడే మృతి చెంది ఉంటారని అంటున్నారు. మృత్యుడి వెంట అతని పాలేరు తుకారాం వెళ్లారని, నగేష్ మృతి చెందిన విషయాన్ని గమనించిన తుకారాం పరార్ అయ్యారని వారు వివరించారు. ఈ విషయమై ఎస్సై గంగారాం సంఘటనస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యమాన్ని ఉసిగొలిపేలా డీడీ తీరు

అటా జిల్లా అధ్యక్షుడు కొడప జ్యోతిరాం

బేల, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలం చించూఘాట్ ఆశ్రమోన్నత పాఠశాల ఆదివాసీ ప్రధానోపాధ్యాయులు అరుణా డ్రాయింగ్ పవర్‌ను గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయడాన్ని ఆదివాసి ఉపాధ్యాయ అసోసియేషన్(అటా) తీవ్రంగా ఖండించింది. అధికారులు తీరు ఆదివాసీ ఉద్యమాన్ని మరింత ఉసిగొలిపేలా ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడప జ్యోరాం ఆరోపించారు. ఈమేరకు శనివారం బేలలో డీడీ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేయని లంబాడా ఉపాధ్యాయులకు వేతనాలను ఇవ్వాలని ఒత్తిడి తీసుకురావడం, పాఠశాలలో ఎలాంటి పనులు చేయకపోవడంతో హాజరుపత్రం అడిగినందుకు ఏకంగా డ్రాయింగ్ పవర్‌ను రద్దు చేయడం పక్షపాత ధోరణికి నిదర్శనమన్నారు. అధికారులు సమస్యలను పరిష్కరించాల్సింది పోయి చర్యలకు పాల్పడడాన్ని ఖండిస్తున్నామన్నారు. రద్దు చేసిన డ్రాయింగ్‌పవర్‌ను తిరిగి యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి గేడం శ్రీరాం, నాయకులు సోయం పరుశురాం, విఠల్, మహేందర్, గంగాధర్, చంద్రశేఖర్, మహిళ నాయకులు కుమ్ర సుమిత్రబాయి పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సంఘం నాయకులు

ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ల నియామకం



పదోన్నతి పొందిన ఎస్సై చంద్రభానును అభినందిస్తున్న ఎస్పీ వారియర్

ఆదిలాబాద్ నేరవిభాగం: స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) విభాగంలో ఇన్నాళ్లుగా ఖాళీగా ఉన్న ఇన్‌స్పెక్టర్, ఎస్సై పోస్టులను భర్తీ చేశారు. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో గుర్తింపు పొందిన ఎస్సై కొంక మల్లేష్‌కు ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ, ఆలంపూర్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు ఎదురొడ్డి పోరాడి శౌర్యచక్ర పథకం దక్కించుకున్న ఏఎస్సై చంద్రభాన్‌కు ఎస్సై బాధ్యతలు అప్పజెబుతూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జిల్లా పోలీసు ఉన్నతాధికారి విష్ణు ఎస్ వారియర్ వారికి తన క్యాంపు కార్యాలయంలో అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ విశ్వ ప్రసాద్, ఎస్సై అన్వర్ ఉల్ ఖాన్, సిసి దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన కొంక మల్లేష్

చేయి తడపందే దస్త్రం కదలదు!



ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు తిష్ఠ వేశారు. కొన్ని శాఖల్లో ప్రతి పనికీ డబ్బులు ఆశిస్తున్నారు. ఏటా వెయ్యిమందికిపైగా బాధితులు అవినీతి నిరోధక శాఖ(అనిశా)ను ఆశ్రయిస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అటు ముఖ్యమంత్రి సహాయ కేంద్రాన్ని చాలామంది బాధితులు ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ మేరకు లంచాలు అడుగుతున్నారో అర్థమవుతుంది. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల్లో ఈ తంతు ఎక్కువగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజు ముగ్గురు బాధితులు అనిశాకు ఫోన్‌చేసి తమను లంచాలపేరిట ఉద్యోగులు వేధిస్తున్న తీరును వెల్లడిస్తున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

- ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్ఠేసిన లంచావతారులు
- అనిశాకు రోజు మూడు ఫిర్యాదులు
- అగ్రస్థానంలో రెవెన్యూ.. ఆ తర్వాత పోలీస్
- ఉమ్మడి జిల్లాలో తగ్గిన కేసులు

అవినీతి నిరోధక శాఖ చురుగ్గా పనిచేస్తేనే కార్యాలయాల్లో ప్రజల పనులు వేగంగా, పారదర్శకంగా జరుగుతాయనేది అందరి నమ్మకం. అయితే గతంతో పోలిస్తే జిల్లాలో అనిశా పనితీరు మందగించింది అని చెప్పడానికి ఈ సంవత్సరం నమోదైన నాలుగు కేసులు అద్దం పడుతున్నాయి. అటుచూస్తే కార్యాలయాల్లో సక్రమంగా పనులు జరగక జనాలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కడెక్కడి నుంచో ప్రతి సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి పాలనాధికారికి, ఎస్పీకి తమ గోడు వినిపిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ స్పందించని అధికారులెందరో..! 2013లో ఏకంగా 20 దాడులు నిర్వహించిన అనిశా జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో వణుకు పుట్టించింది. దాని తీవ్రత తగ్గి కేసుల సంఖ్య నాలుగుకు పడిపోవడంతో పరిస్థితి తలకిందులైనట్లు తెలుస్తోంది. తరచూ అనిశా దాడులు జరిగితేనే కార్యాలయాల్లో సక్రమంగా పనులు జరుగుతాయని బాధితులు అభిప్రాయపడుతున్నారు.

ఈ సంవత్సరం అనిశాకు	
వచ్చిన ఫిర్యాదులు:	1,080
రెవెన్యూశాఖ:	410
పోలీసుశాఖ:	108
ఇతర శాఖలు:	562

ముందంజలో రెవెన్యూ.. పోలీస్

బాధ్యతాయుత విధులు నిర్వహించినా, నిర్వహించపోయినా పట్టించుకునేవారు ఎవరూ లేరనే ధీమా పలువురు అధికారుల్లో పెరిగిపోయినట్లు తెలుస్తోంది. రెవెన్యూ, పోలీసుశాఖ, పురపాలకాలు, రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్స్, చెక్‌పోస్టులు, రవాణా, లాండ్ అండ్ సర్వే, మండల కేంద్రాల్లోని కార్యాలయాలు తదితర శాఖల్లో పలువురు అధికారులు లంచావతారుల వేషం కట్టినట్లు ఆరోపణలున్నాయి.



రవాణా, కమర్షియల్ టాక్స్‌లలో అక్కడ పనిచేసే ఉద్యోగులు నేరుగా లంచాలు తీసుకోకుండా ప్రైవేటు వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని సాఫీగా పనులు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు సంవత్సరాలుగా చూస్తే అనిశా అధికారులు ఈ శాఖల వైపు కనీసం కన్నెత్తి కూడా చూసిన దాఖలాల్లేవు. అటు రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ సేవలు అందుతున్నప్పటికీ, అక్రమాలకు తావు లేదు.

తరచూ దాడులు జరగాలి...

ప్రభుత్వ కార్యాలయాల్లో తరచూ అనిశా దాడులు జరిగితేనే అధికారులు, ఉద్యోగుల్లో కాస్త భయం ఉంటుంది. 2013లో జిల్లాలో అనిశా దాడులు ఎక్కువ సంఖ్యలో జరిగాయి. ఒక్క సంవత్సరంలోనే ఏకంగా 20 దాడులు నిర్వహించారు. అప్పటి డీఎస్పీ సుదర్శన్‌గౌడ్ తనకు వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించేవారనే అభిప్రాయాలున్నాయి. అంతకంటే ముందు 2011లో ఒకే ఒక అనిశా దాడి జరిగింది. 2012 లోనూ ఐదు దాడులతో సరిపుచ్చారు. ఆ సమయంలో జిల్లాలో అధికారుల పనితీరు మందగించిందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే 2013లో సుదర్శన్‌గౌడ్ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తరువాత పరిస్థితిలో మార్పు వచ్చింది. 2013లో 20, 2014లో 12 దాడులు నిర్వహించి అన్ని శాఖల్లో వణుకు పుట్టించారు. అనంతరం ఒక సంవత్సరం పాటు నిరంతర దాడులు జరిగినప్పటికీ, 2016లో పరిస్థితి భిన్నంగా తయారైనట్లు తెలుస్తోంది.

సంవత్సరాల వారిగా అనిశాకు చిక్కిన వారి సంఖ్య...

సంవత్సరం	2015	2016	2017
చిక్కిన అధికారులు	11	5	4

నేర్పుగా లంచాల స్వీకరణ...

అవినీతి నిరోధక చట్టం ప్రకారం ఏ ఉద్యోగైనాసరే విధి నిర్వాహణలో లంచాలు తీసుకోవడం నేరం.! ఈ విషయం ప్రతి ఉద్యోగికీ తెలుసు. అయితే కొందరు నేర్పుగా డబ్బులు తీసుకోకుండా, పక్కదారి పడుతున్నారు. నగదు రూపంలో కాకుండా బంగారం, వాహనాలు, అపార్ట్‌మెంట్లు ఇలా ఇతర రూపాల్లో లంచాలు తీసుకుంటున్నారు. అయితే చాలామంది ఉద్యోగులు లంచాలు తీసుకోవడంలో మధ్యవర్తులను వాడుకుంటారు. ఇది కూడా నేరమే.! మధ్యవర్తి ఉద్యోగి కాకపోయినాసరే. పట్టుబడితే అవినీతి ఉద్యోగితోపాటు, మధ్యవర్తికి కూడా జైలుశిక్ష పడుతుంది. కొన్నికేసుల్లో మధ్యవర్తులకే ఎక్కువ రోజులు జైలుశిక్ష పడ్డ దాఖలాలు ఉన్నాయి. నేరం రుజువైతే ఏడేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశాలున్నాయి.

పూర్తిగా పరిశీలించిన తరువాతే దాడులు

- అనిశా డీఎస్పీ, కిరణ్‌కుమార్

మాకు వచ్చే ప్రతి ఫిర్యాదును పూర్తిస్థాయిలో పరిశీలించిన తరువాతే దాడులు నిర్వహిస్తాం. అయితే ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సిన అవసరముంది. ఏ శాఖలోనైనా అధికారి, ఉద్యోగి అవినీతికి పాల్పడ్డట్లు తెలిస్తే పూర్తి వివరాలను మాకు తెలియజేయాలి.

ఆపిల్‌బేర్ పంటక్షేత్ర సందర్శన

తరలివెళ్లిన శాస్త్రవేత్తలు, రైతులు

భీంపూర్, న్యూస్‌టుడే: ఆదర్శ రైతు ఏనుగు విలాస్‌రెడ్డి సాగుచేస్తున్న ఆపిల్‌బేర్(పెద్ద నేరేడు) పంటక్షేత్రాన్ని శాస్త్రవేత్తలు, రైతులు శనివారం సందర్శించారు. మండలంలోని కరంజి-టి గ్రామశివారులోని పంటక్షేత్రానికి తరలివెళ్లారు. విలాస్‌రెడ్డి ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ.. వ్యవసాయాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని ప్రయోగాత్మకంగా ఎకరం భూమిలో ఆపిల్‌బేర్ పంటను సాగుచేసి సఫలురయ్యారు. పంట చేతికిరావడంతో వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీధర్‌చౌహాన్, రాజశేఖర్‌లతో పాటు ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కరంజి, గోముత్రి, అంతర్గాం గ్రామ రైతులు క్షేత్రాన్ని పరిశీలించారు. సేంద్రీయ విధానంలో అతితక్కువ పెట్టుబడితో పంటసాగుచేస్తున్నట్లు రైతు విలాస్‌రెడ్డి వివరించారు. కిలోకి రూ. 30-40కి గ్రామంలోనే విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. వాణిజ్యపరంగా కాకుండా స్థానికులకు పోషక విలువలు కలిగిన పండ్లను అందించాలన్న ఉద్దేశ్యంతోనే ఆపిల్‌బేర్‌పంటను సాగుచేసినట్లు తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో 90ఏళ్ల పాటు దిగుబడి వచ్చే



ఆపిల్‌బేర్ పంటక్షేత్రాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

ఆపిల్‌బేర్ పంటతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సదరు రైతు పంటక్షేత్రంలో అంతరపంటగా కందితో పాటు క్యారెట్, కూరగాయలు వంటి 14 రకాల పంటలను సాగుచేస్తుండటం విశేషం. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తమకే ఈ పంటక్షేత్రం పరిశోధన చేసేలా ఉందని రైతు కృషిని కొనియాడారు. మరింత మంది రైతులు పంటక్షేత్రాన్ని సందర్శించాలని కోరారు.



గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెన్‌గంగ జాతరలో సందడి

- తరలివచ్చిన ఇంటిల్లిపాది
- నేటితో ముగింపు

బేల, న్యూస్‌టుడే: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న పెన్‌గంగా వద్ద కొనసాగుతున్న జాతరలో శనివారం సందడి నెలకొంది. ఇరు రాష్ట్రాల నుంచి వందలాదిగా ఇంటిల్లిపాది తరలివచ్చిన భక్తులతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. నదితీరమంత భక్త సంద్రంగా మారింది. తొలత భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నైవేద్యం తయారు చేశారు. అక్కడే గంగమ్మకు నైవేద్యంను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నదిలో కొలువైన దేవుళ్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో వెలిసిన రంగురట్నాల వద్ద పిల్లలు కేరింతలు కొట్టారు. ఆదిలాబాద్, జైనథ్, బేల, తాంసి, తలమడుగు మండలాలతో పాటు మహారాష్ట్రలతో భక్తులు తరలివచ్చారు. ఐదు రోజుల పాటు కొనసాగుతున్న జాతర వేడుకలను ఆదివారం ముగియనున్నాయి.



కుమిలిన అన్నదాత.. పంట పశువులకు మేత

నకిలీ విత్తనాలు, గులాబీ పురుగుల ప్రభావంతో పత్తి పంట ఆశించిన దిగుబడులు ఇవ్వలేకపోయింది. అప్పులు చేసి అష్టకష్టాలు పడి పండించిన అన్నదాతకు చివరికి నిరాశే మిగులుతోంది. జనవరి నెలాఖరువరకు పత్తి పంట దిగుబడి రావాల్సి ఉండగా డిసెంబర్‌లోనే దాని కాలం ముగిసిపోతోంది. దీంతో చేసేదేమీ లేక రైతులు పశువులకు ఆహారంగా వదిలేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని ఓ పత్తి చేనులో కనిపించిన చిత్రమిది.

– చిత్రాలు: ఈనాడు, ఆదిలాబాద్

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే : పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఒక బాధ్యతగా భావించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం జారీచేసిన 'స్వచ్ఛ భారత్ ప్రక్రియ ప్రణాళిక' ఉత్తర్వుల ఆధారంగా శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందని, తద్వార ఉద్యోగులు ఒత్తిడి రహిత విధులు నిర్వహించే వీలుందన్నారు. కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి జీవన్‌కుమార్, ప్రథమశ్రేణి న్యాయమూర్తి పి ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌సింగ్, నాగేశ్వర్, ప్రభుత్వ ప్లీడర్లు రమణారెడ్డి, శ్రీరాం, మల్లికార్జున్, కోర్టు పాలనాధికారి నర్సిములు, పర్యవేక్షకులు మోహన్, రవీంధర్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



శుభ్రపరుస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ



8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివరావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగా వాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?

A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.


A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).



Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

\- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)


Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

బింబో & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

హాయ్! బుజ్జీ



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, దృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శా వైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

'అహంకారాన్ని వీడితే అన్నీ శుభాలే'

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: నేటి సమాజంలో మనిషి అహంకారాన్ని వీడితే అన్ని శుభాలే కలుగుతాయని హరి భక్త పారాయణ మారుతి ధన్నురే మహరాజ్ అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి పంచాయతీలోని గురుసాధక ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంసారంలో సుఖ శాంతులు పొందడానికి ప్రతిఒక్కరూ భక్తి మార్గంలోకి రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గజానంద్, గోవింద్, నాందేవ్, వెంకటరావ్, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: గుడిహత్నూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ప్రత్యేక దృష్టి సారించి వంతెన నిర్మాణానికి రూ. 21.22 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని గుడిహత్నూర్ జడ్పీటీసీ సభ్యుడు కేశవ్‌గిత్తె అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని తెరాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడిహత్నూర్ ప్రయాణ ప్రాంగణం ముందర వంతెన లేని కారణంగా గతంలో అక్కడ జరిగిన రహదారి ప్రమాదంలో ఎందరో మంది ప్రాణాలు పోగొట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యరాజ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ అడెశీల, సర్పంచులు నిర్మల, జలంధర్, ప్రతాప్, నాయకులు వినోద్, రమేష్ జాదవ్, చంద్రశేఖర్, వామన్‌పటేల్, గఫార్, వైజనాథ్, బర్కత్ అలీ, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రిని కలిసిన కుర్సం నీలాదేవి

సిరికొండ, న్యూస్‌టుడే: సిరికొండ మండలం రాయిగూడకు చెందిన కుర్సం నీలాదేవి ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా నియామకమైంది. దీంతో ఆమె శనివారం హైదరాబాద్‌లో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ జిల్లాలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి, సమస్యలను సైతం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'సువ్విలా'

రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు: హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC (TTD) — ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా — ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఏటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని — ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES — ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX — ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సిక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

'గిరి' పుణ్యక్షేత్రం.. ఖాందేవుని ఆలయం

పక్షం రోజుల జాతరలో ప్రత్యేక పూజలకు వస్తున్న ఆదివాసీలు


ఖాందేవుని మందిరం; (అంతరచిత్రం) మందిరంలోని వాగోబా విగ్రహం

నార్నూర్, న్యూస్‌టుడే

పుష్యమాసం ఆదివాసీల పవిత్ర మాసం. మాస ప్రారంభం నుంచి అంతిమం వరకు ఆదివాసీలు పవిత్రతలను అనుసరిస్తూ వారి కుల దైవాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. రాయిసిడాం కటోడ వారి జంగుబాయి పెర్సపేన్ (కెరమెరి మండల పుణ్య క్షేత్రం), నాగోబా పూజకు మేస్రం వంశస్థుల జంగాజల్ యాత్ర(ఇంద్రవెల్లి మండల పుణ్యక్షేత్రం), జైజంగు - జై లింగు దీక్షలు(కుమురం భీం జిల్లా జైనూర్ మండలం జంగాంవ్ క్షేత్రం) ఇలా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా ఉత్తర - దక్షిణాదిన ఆదివాసీలు తమ దేవీ దేవతలకు ప్రత్యేక పూజలు చేసే పవిత్ర మాసం ఇదే.

ఖాందేవుని ప్రస్థానం..

1919 సంవత్సరంలో నార్నూర్ గ్రామంలో ఆబాది (గ్రామ ఏర్పాటు)నకు అప్పటి పూర్వీకులు అడవిని కొట్టి గ్రామాన్ని, వ్యవసాయ క్షేత్రాన్ని తయారు చేశారు. కానీ దట్టమైన అడవిలో పులులు అధికంగా ఉండడంతో పశువులను, మనుషులను పులులు వేటాడేవి. ఇలా కొనసాగితే ఈ ప్రాంతంలోని మనుషులు, పశువులన్నీ అంతరించి పోతాయన్న భయం గ్రామాన్ని ఏర్పాటు చేసిన తొడసం ఖమ్ము పటేల్, చాలూర్కర్ లింగూజీ, బాణోత్ శంకర్ పటేల్‌లకు పట్టుకుంది. కానీ అసహాయకులుగా మిగిలి, వ్యవసాయానికి వెళ్తే కలిసి కట్టుగా వెళ్లేవారు. ఒక రోజు ఖమ్ముపటేల్ ఎదురుగానే పెద్దపులి వచ్చి ఎద్దులపై దాడి చేసి ఎత్తుకొని వెళ్లింది. ఆలోచిస్తూ ఖమ్ముపటేల్ తమ చేను


ఖాందేవునికి పూజలు చేస్తున్న తొడసం వంశ కటోడలు

నుంచి ఇంటిముఖం పట్టారు. రాత్రి తిని పడుకోగా పటేల్ కలలోకి నరసింహావతారం వచ్చి మీరు ఫలానా స్థలానికి వెళ్లి చూస్తే అక్కడ ఖాందేవుడుంటాడు. అక్కడ శాంతి పూజలు చేస్తే గ్రామానికి, పశువులకు శాంతి కలిగి, రైతుల సమృద్ధి, అందరికీ క్షేమం ఉంటుందని అదృశ్యమయ్యాడు. మరుసటి ఉదయం పుష్య పౌర్ణమిన గ్రామంలోని పెద్దలు లింగూజీ, లోఖండే సోమాజీ, శంకర్ పటేల్‌లకు కల గురించి ఖమ్ము పటేల్ వివరించాడు. వీరందరు కలిసి వెంటనే స్నానమాచరించి పవిత్ర ఉపవాసాలతో పూజ సామగ్రి తీసుకొని స్థలానికి వెళ్లగా వాస్తవంగానే ఖాందేవుడు కొలువుదీరి ఉన్నాడు. పక్కన పెద్దపులి పాదాల ముద్రలు నేలపై ఉన్నాయి. తొడసం ఖమ్ము పటేల్, సహ పెద్దలు దేవునికి ప్రత్యేక పూజలు ఇంటికి తిరిగి వచ్చారు. గ్రామంలో అన్నదానం తదితర సాంప్రదాయ కార్యక్రమాలు చేశారు. అప్పటి నుంచి పెద్దపులులు ఎవ్వరికి కనిపించలేదని తొడసం వంశ కటోడలు తొడసం సోనేరావు, తొడసం గోపాల్, తొడసం నాగోరావులు చెబుతున్నారు.

ఏటా జాతర..

ప్రతి ఏడాదిలాగానే జనవరి ఒకటిన పుష్య మాస పౌర్ణమి రోజున నార్నూర్ మండల కేంద్రంలోని ఖాందేవుని వద్ద ఆదివాసీ తొడసం వంశస్థులు తొలిగా ఖాందేవుని పూజలు చేసి జాతరను ప్రారంభించారు. మరుసటి రోజు 2న తొడసం ఆడపడుచు ఖైర్‌డాట్వా గ్రామానికి చెందిన మడావి హన్వంతిబాయి దేవుని ఎదుట కూర్చొని 2 కిలోల నువ్వుల నాటు నూనెను తాగి విశ్వశాంతి కోరింది. ఆ ఘట్టంతో జాతర ప్రారంభమై వివిధ రకాల దుకాణాలు, హోటళ్లు, పిల్లలకు రంగుల రాట్నాలు, యువతులకు


ఖాందేవుని వద్దకు ఎడ్ల బండ్లపై వస్తున్న ఆదివాసీలు

గాజుల దుకాణాలు వెలిశాయి. నార్నూర్ మండల ఇరుగు పొరుగు మండలాలే కాకుండా ఆసిఫాబాద్, ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల ప్రజలతో పాటు మహారాష్ట్రలోని ప్రజలు దేవుని ప్రత్యేక పూజలకు, జాతరకు తరలి వస్తున్నారు.

జాతరలో జిలేబీ ప్రత్యేకం..

కుటుంబ సమేతంగా బంధువులతో కలిసి జాతరకు వచ్చిన వారు ఇష్టపూర్వకంగా హోటళ్లకు వెళ్లి జిలేబీ (తియ్యటి తిను బండారం) తింటారు. దోస్తులు-మిత్రులు జాతరలో కలిసినా ప్రత్యేకంగా జిలేబీ తింటారు. జాతరకు వచ్చిన ప్రజలు గాజులు, పెళ్లిల్లో బహూకరించే వస్తువులు, చిన్న పిల్లల ఆట సామగ్రి, తదితర వస్తువులను కొనుగోలు చేసి అంతిమంగా తప్పకుండా జాతరలోని రంగుల రాట్నాలు(ఉయ్యాలలు) ఊగుతారు.


విశ్వశాంతి కోరుతూ 2 కిలోల నాటునూనె తాగుతున్న తొడసం ఆడపడుచు హన్వంతిబాయి


తొడసం ఆడపడుచులతో కలిసి ఖాందేవుని పూజల్లో ఎమ్మెల్యే కోవలక్ష్మీ


జాతరలోని ప్రత్యేక తినుబండారం 'జిలేబీ' చేస్తున్న దృశ్యం

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

పొగమంచులో పరిశ్రమ అందాలు..!



జిల్లాకు తలమానికంగా నిలిచిన సిమెంటు పరిశ్రమ పరిసరాలు అందాలు కనువిందు చేస్తున్నాయి. పొగమంచుతో పాటు పచ్చని పంటలు, భారీగా పెరిగిన వృక్షాలు ఆహ్లాదాన్ని పంచుతున్న చిత్రమిది.

చిత్రం: ఈనాడు, ఆదిలాబాద్

18 నుంచి ప్రథమ సంవత్సరం ప్రయోగ పరీక్షలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: డా. బీ.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 18వ తేదీ నుంచి బీఎస్సీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభమవుతాయని ప్రాంతీయ సమన్వయ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్లయ్య తెలిపారు. 18 నుంచి 21వ తేదీ వరకు బాటనీ, ఫిజిక్స్, 22 నుంచి 25 వరకు కెమిస్ట్రీ, 27 నుంచి 30 వరకు జువాలజీ, మ్యాథమెటిక్స్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఉంటాయని వివరించారు. సిర్పూర్-కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, రెబ్బెన, మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్, భైంసా విద్యార్థులకు ఈ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. హాల్‌టికెట్లు వారి అధ్యయన కేంద్రాలకు పంపించామని వాటి ఆధారంగా సబ్జెక్టుల వారిగా సమయ సారణి చూసుకొని తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు 08732- 221016 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బోథ్

నేడు గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఆదివారం స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ భవనంలో నిర్వహించనున్నట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి సాయినాథ్‌గౌడ్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించనున్నట్లు వెల్లడించారు.

8 నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభం

సిరికొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఈ నెల 8వ తేది నుంచి క్రికెట్ పోటీలను తెరాస నాయకుల సహకారంతో యువచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు బొడ్డు దత్తు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ. 1111, ద్వితియ ద్వితియ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 6001 నగదును పారితోషకంగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

సంకేతాలు నిలిచాయి.. సమస్యలు పెరిగాయి

సతమతమవుతున్న ప్రజలు

సిరికొండ, న్యూస్‌టుడే:

రెండు వర్గాల మధ్య గొడవల కారణంగా ప్రభుత్వం సంకేతాలను నిలిపివేసింది. ఇలా ఒకటి రెండు రోజులు కాదు కదా.. దాదాపుగా నెల రోజులు గడుస్తుంది. దీంతో ప్రస్తుతం ఎదురవుతున్నా ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ప్రధానంగా ప్రభుత్వ, మీసేవ కేంద్రాల్లో పనులు కొనసాగకపోవడంతో ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతం. తమ పనులు కాకపోవడంతో పాటు మీసేవ కేంద్రాలు మూతపడే పరిస్థితి దాపురించడంతో ఇబ్బందులు తీవ్రంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'న్యూస్‌టుడే' కథనం.

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయి. ఏ చిన్న అవసరం వచ్చినా మండల కేంద్రాలకు రావాల్సిందే. ప్రస్తుతం ఏ చిన్న పని



వెలవెలబోతున్న సిరికొండలోని మీసేవ కేంద్రం

అయినా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. డబ్బులు తీసుకోవడం నుంచి ధ్రువీకరణ పత్రాల వరకు అంతా డిజిటలే. ఏదైనా ధ్రువీకరణ పత్రం పొందడానికి ప్రస్తుతం ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. నిత్యం మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ రెండు రకాలు డబ్బులను వృథా చేసుకుంటున్నారు. ప్రస్తుతం చాలా మంది బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లిన వారు సైతం ఇక్కడి బాగోగుల గురించి చర్చించుకుందామన్నా, అక్కడ వారి పరిస్థితులు ఎలా ఉన్నాయో అడుగుదామన్నా ఆ పరిస్థితి కనిపించడం లేదు. దీంతో వీరి కుటుంబ సభ్యులు నిత్యం వేదనకు గురవుతున్నారు. ఇప్పటికే చాలా మంది చరవాణుల ద్వారానే బ్యాంకు లావాదేవీలు జరుపడం, బస్సు, రైలు టిక్కెట్లు బుకింగ్, గ్యాస్ బుకింగ్ చేసుకోవడం మొదలు కావడంతో ఆదిలోనే ఇలాంటి పరిస్థితులు దాపురించడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఇదేనా డిజిటల్

ప్రస్తుతం ప్రభుత్వాలు దేశం డిజిటల్ దేశంగా మారుతుందని గొప్పలు చెప్పుకుంటున్నా, ప్రస్తుత పరిస్థితులు చూస్తే మాత్రం విస్మయం చెందాల్సిందే. ప్రతిఒక్కరూ ఆన్‌లైన్ ద్వారానే లావాదేవీలు నిర్వహించాలని, దరఖాస్తులు, ఇలా ఏ విషయమైనా ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాల్సి వస్తోంది. నెలల తరబడి సేవలు స్తంభించిపోతే పరిస్థితి ఏంటో మాత్రం తెలియనట్లుగా మారింది. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు, అధికారులు దృష్టి సారించడం లేదు.



చాలా ఇబ్బందిగా ఉంది

- రాజు, మీ సేవ ఆపరేటర్

నెల రోజులుగా ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. మీ సేవలో ఎలాంటి పనులు జరుగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం 30 నుంచి 40 మంది ఆయా మారుమూల గ్రామాల నుంచి మీసేవ కేంద్రానికి వస్తూ పని కాకుండానే తిరుగుముఖం పడుతున్నారు. దీంతో రెండు రకాలుగా నష్టపోక తప్పడం లేదు. ప్రభుత్వం దృష్టి సారించి ఆన్‌లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించేలా చూస్తే బాగుంటుంది. దీంతో అందరి సమస్యలు తీరుతాయి.



ఫలితం లేకుండా పోయింది

- రాదేశ్యాం, రాంపూర్

ప్రభుత్వం ఎరువుల దుకాణాల్లో తప్పనిసరిగా ఆన్‌లైన్ రూపంలోనే లావాదేవీలు నిర్వహించాలని చెప్పడంతో స్వైపింగ్ యంత్రాలను వినియోగిస్తున్నాం. దీంతో ప్రస్తుతం నెల రోజులుగా ఆన్‌లైన్ సేవలు లేకపోవడంతో నగదు రూపంలోనే లావాదేవీలు నిర్వహిస్తున్నాం. ఇలా నెలల తరబడి అంతర్జాల సమస్యతో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికే చాలామంది బ్యాంకుకు వెళ్లడం తగ్గించి ఇలా నగదు రహిత లావాదేవీలు నిర్వహించడం ప్రారంభించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇలాంటి పరిస్థితులు తీసుకురావడంతో వీటిపైన నమ్మకం సైతం పెట్టుకోరు. ఇప్పటికైనా వెంటనే పునరుద్ధరించే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.



మాల సంక్షేమ సంఘ కాలసూచీలను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

మాల సంక్షేమ సంఘ కాలసూచీ విడుదల

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల కేంద్రంలోని డా. బిఆర్. అంబేడ్కర్ విగ్రహం ముందు శనివారం మాల సంక్షేమ సంఘం నాయకులు వారి సంఘం కాలసూచీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం మాల కులానికి చెందిన ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు రుణాలను అందజేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ వారి కోసం ప్రత్యేక బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఎల్కరాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మెత సుభాష్, ఉపాధ్యక్షుడు మైల గంగయ్య, కోశాధికారి గోళి స్వామి, నాయకులు సి. లక్ష్మణ్, ఎమ్. రమేష్, కె. మహెందర్, గోపి, రాములు, రమేష్, సతీష్, రవి, మల్లేష్, సతీష్, అమృత్, మునేశ్వర్, సత్యపాల్, ప్రభాకర్, సంఘపాల్, చందర్, ప్రవీణ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ సంఘం కాలసూచీ ఆవిష్కరణ

నేరడిగొండ: నేరడిగొండ మండల డీటీఎఫ్ సంఘం రూపొందించిన కాలసూచీని మండల విద్యాధికారి అన్‌రెడ్డి భూమారెడ్డి ఆసంఘం నాయకులతో కలిసి శనివారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఉక్రోదర్, మండల అధ్యక్షుడు రూపావత్ రమేష్, కార్యదర్శి గణపతి, సభ్యులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

తాంసి, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని బీమా- కోరేగావ్‌లో ఆకారణంగా దళితులపై దాడి చేయడం అప్రజాస్వామికమని, దాడి చేసిన వారిని గుర్తించి శిక్షించాలని తాంసి మండల ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ సంఘం సభ్యులు శనివారం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. దుకాణాలు, హోటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను బంద్ చేశారు. అనంతరం తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపీడీవో భూమయ్యకు వినతి పత్రం అందించి, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో దళితులపై దాడులు రోజు రోజు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ, అంబేడ్కర్ సంఘాల నాయకులు మహేష్, శ్రీనివాస్, అశోక్, ఉశన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మహారాష్ట్రలోని కోరేగావ్‌లో ఇటీవల దళితులపై దాడి చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మాల సంక్షేమ సంఘం, అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎల్క రాజు, అమృత్, బొమ్మత సుభాష్ పాల్గొన్నారు.

సకాలంలో చెల్లించాలి

నేరడిగొండ, న్యూస్‌టుడే: తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్ అడెల్లు మహిళా సంఘ సభ్యులకు తెలిపారు. నేరడిగొండ మండలం తేజాపూర్ గ్రామంలో శనివారం స్వాతిక గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు, స్త్రీనిధి, ద్వారా తీసుకున్న రుణాలను వాయిదాల ప్రకారం చెల్లించాలని, రుణాలను సకాలంలో చెల్లించిన సంఘాలకు నూతన అప్పులను అందిస్తామన్నారు. తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఇచ్చోడ మండలం అడెగామ(బి) ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఆ పాఠశాల ఛైర్మన్ కదం ప్రదీప్, ప్రధానోపాధ్యాయుడు కె. మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో అమలవుతున్న ఆంగ్ల మాధ్యమ బోధన, ఇతర అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పాఠశాల భవనం మరమ్మతుల గురించి గతంలో జిల్లా పాలనాధికారి, ఆర్‌వీఎం పీఓకు విన్నవించిన ఫలితం లేదని మరోసారి జిల్లా పాలనాధికారిని కలిసి విన్నవించాలని తీర్మానించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, శుద్ధజల యంత్రం ఏర్పాటు, ఆంగ్ల మాధ్యమ పుస్తకాల కొనుగోలు, ప్రత్యేక విద్యావాలంటీర్ల వేతనాల గురించి చర్చించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కదం సుభాష్‌పటేల్, ఎంపీటీసీ సభ్యుడు కె. సుభాష్, కదం బాబారావ్, ఇచ్చోడ జడ్పీ పాఠశాల ఛైర్మన్ కదం గోపిరాజ్‌తో పాటు మరో 45మంది పాఠశాల కమిటీ సభ్యులు, పోషకులు హాజరయ్యారు.

సామాజిక సేవలో యువత ముందుండాలి

తలమడుగు, న్యూస్‌టుడే: సామాజిక సేవలో యువత ముందుండాలని తహసీల్దార్ అతిఖొద్దిన్ అన్నారు. తలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మందగూడలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి విద్యార్థులు కృషిచేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవతో పాటు చదువులోనూ రాణించాలని సూచించారు. తర్వాత ఎస్సై సుబ్బారావుతో కలిసి గ్రామంలోని స్వచ్ఛభారత్ చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సంతోష్ కుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది పనితీరుపై సభ్యుల ఆగ్రహం

గుడిహత్నూర్ మండల సమావేశం

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వకుండా విధులను ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంపీపీ సత్యరాజ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. లింగాపూర్ ఎంపీటీసీ సభ్యుడు కొల్లురి వినోద్ మాట్లాడుతూ మండలానికి మంజూరైన నిధుల వివరాల గురించి ఏపీఓ సంగీత ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం అందించడం లేదన్నారు. గుడిహత్నూర్ గ్రామ పంచాయతీలో సీనియర్ మెట్‌ను క్షేత్ర సహాయకుడిగా నియమించాలని పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉపాధిహామీ పథకం కింద కొల్హారి గ్రామ పంచాయతీలో శ్మశాన వాటిక పనులు పూర్తి చేసి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కూలీలకు వేతనాలు మంజూరు కాలేదని సర్పంచి బాలాజీ పటేల్ ఫిర్యాదు చేశారు. మచ్చాపూర్ పంచాయతీలోని వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్తు స్తంభాలు వంగిపోవడంతో విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని మచ్చాపూర్ సర్పంచి రాఠోడ్ ప్రతాప్ సభ దృష్టికి తీసుకొచ్చారు. మండ



గుడిహత్నూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యరాజ్

లంలోని మన్నూర్ బీసీ కాలనీ, గుడిహత్నూర్ ఎస్సీ కాలనీలో ఉన్న 11 కేవీ విద్యుత్తు లైన్‌ను తొలగించాలని ఎంపీపీ సత్యరాజ్ విద్యుత్ ఏఈ తిరుపతిరెడ్డిని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందజేస్తున్న రాయితీల గురించి ఉద్యానవన ఏఈఓ శైలజ వివరించారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొనకుండా ప్రతి కుటుంబంలో మరుగుదొడ్లు నిర్మించుకునేలా గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించి మార్చి లోపు మండలంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయించాలని గుడిహత్నూర్ జడ్పీటీసీ సభ్యుడు కేశవ్‌గిత్తె మండల అధికారులను సూచించారు. మండలంలోని కొల్హారి, ముత్నూర్ గ్రామాలకు బీటీ రహదారి ఉన్నప్పటికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆత్మ ఛైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. సమావేశంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడెశీల, ఎంపీడీఓ పుష్పలత, తహసీల్దార్ అర్క మోతీరాం, మండల విద్యాధికారి నారాయణ, పశువైద్యాధికారి జీవన్, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఏఓ మహేందర్, ఐసీడీఎస్ సీడీపీఓ హషీన, సూపర్‌వైజర్ పద్మ, ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను ఎంపీపీకి వివరిస్తున్న కొల్హారి సర్పంచి

ఎంపీ కృషితోనే రహదారుల నిర్మాణం

తాంసి, న్యూస్‌టుడే: ఎంపీ గోడం నగేష్ కృషితోనే జాతీయ రహదారికి బోరజ్, జందాపూర్, రాంపూర్ వద్ద దిగేందుకు రహదారులు మంజూరయ్యాయని తెరాస జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి రాజు అన్నారు. మండల కేంద్రం తాంసిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుంచి తాంసి, తలమడుగు మండలా కేంద్రాలకు, మహారాష్ట్ర సరిహద్దు వరకు రూ. 30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌రెడ్డి, అరుణ్‌కుమార్, సదనందం, నారాయణ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బోథ్



కార్యదర్శులు లేక.. సమస్యలు తీరక

✳ గ్రామాల్లో ఇన్‌ఛార్జుల పాలనతో సమస్యల తిష్ఠ ✳ ఏళ్ల తరబడి వేధిస్తున్న సిబ్బంది కొరత

తలమడుగు, న్యూస్‌టుడే:

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే గ్రామస్థాయి అధికారుల పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటంతో పల్లె ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసి పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటంలో కీలకంగా వ్యవహరించాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శుల పోస్టుల కొరత తీవ్రంగా ఉంది. ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. పన్నుల వసూలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీటి సమస్య తదితర వాటికి పరిష్కారం చూపే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే. పోస్టులు భారీగా ఖాళీగా ఉండటం, ఉన్న పంచాయతీ కార్యదర్శులకే గ్రామాల అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపై పనిభారం పెరిగింది. దీంతో వారు పూర్తిస్థాయిలో గ్రామాల్లో సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గవ్యాప్తంగా 'న్యూస్‌టుడే' కథనం.

బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు, తాంసి, గుడిహత్నూర్, నేరడిగొండ, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, బోథ్ మండలాల్లో మొత్తం పంచాయతీలు 114 ఉన్నాయి. ఇందులో మొత్తం 79 కార్యదర్శులకు 55 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. ఒక్కో పంచాయతీకి ఒక్కో కార్యదర్శి ఉండాలి. పంచాయతీలకు సరిపడా కార్యదర్శులు లేకపోవడంతో ఉన్న వారిపైనే అదనపు భారం పడే పరిస్థితి ఏర్పడింది. తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలతో పాటు మరో మూడు, నాలుగు గ్రామ పంచాయతీల అదనపు బాధ్యతలు చేపట్టాల్సి ఉండటంతో వారు పూర్తిస్థాయిలో అభివృద్ధిపై దృష్టిసారించలేకపోతున్నారు.



కప్పర్‌దేవిలో అధ్వానంగా ఉన్న పారిశుద్ధ్యం

ఇప్పటికే పనిభారంతో పాటు అదనపు బాధ్యతలతో వారు మరింత ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రధాన గ్రామపంచాయతీలకు సైతం ఇన్‌ఛార్జిలే దిక్కయార్యంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు తలమడుగు మండలంలోని ఝురి పంచాయతీ కార్యదర్శి వినోద్‌కు అదనంగా దేవాపూర్, పల్లి, బరంపూర్ బాధ్యతలు అప్పగించారు. ఈయనతో పాటు మరో ఇద్దరు కార్యదర్శులకు అదనంగా నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడంతో అక్కడి సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై పూర్తిస్థాయిలో సమయాన్ని కేటాయించలేకపోతున్నారు.

మండలాలు	ఉండాల్సినవారు	ఉన్నవారు
తలమడుగు	11	06
తాంసి	10	06
నేరడిగొండ	11	09
గుడిహత్నూర్	10	05
ఇచ్చోడ	15	11
బోథ్	12	11
బజార్‌హత్నూర్	10	07
మొత్తం	**79**	**55**

34 రకాల విధులు చేపట్టాల్సి ఉంది

పంచాయతీ కార్యదర్శులు పరిపాలన సంక్షేమం, సమన్వయం కోసం 34 రకాల విధులను చేపట్టాల్సి ఉంది. రికార్డుల నిర్వహణ, గ్రామసభల ఏర్పాటు, పన్నుల వసూలు, గ్రామపంచాయతీ తీర్మానాల అమలు, భూములు, ఆస్తుల పరిరక్షణ, దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు నివేదిస్తారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారుల ధ్రువీకరణ, జనన, మరణ దస్త్రాల నిర్వహణ, మహిళా శిశు సంక్షేమ పథకాల సక్రమ అమలు లబ్ధిదారుల గుర్తింపు, వివిధ రుణాల పంపిణీ, పింఛన్ల పంపిణీలో సహకరించాలి. గ్రామాల్లో పలు అవసరాల గుర్తించి పరిష్కరించే దిశగా ప్రణాళికల రూపకల్పన చేపట్టాలి.

గ్రామాల్లో సమస్యలు

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో గ్రామాలకు తాగునీటి అవసరాలకు అందిస్తుండటంతో గ్రామాలకు తాగునీటి అందించే బోర్లు వట్టిపోతున్నాయి. దీంతో చాలా గ్రామాల్లో నీటి సమస్య తలెత్తుతుంది. చాల గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ తరుణంలో నిత్యం పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాల్సి ఉంటుంది. వేసవికాలం రానుండటంతో మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్ర రూపం దాల్చే పరిస్థితులు నెలకొననున్నాయి.



☛ ఈ చిత్రంలో కనిపిస్తున్న మురుగు కాలువ తలమడుగు మండల కేంద్రంలోనిది. చాలా కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. పలు సందర్భాలల్లో దీనిగుండా వెళ్లే ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు ఇలా ఉంటే వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో చిత్రం చూస్తే అర్థమవుతుంది. కార్యదర్శులకు అదనపు బాధ్యతలు భారమవుతుండటంతో దేనికి న్యాయం చేయలేని దుస్థితి నెలకొంది.

ఖాళీల విషయాన్ని ప్రభుత్వానికి విన్నవించాం

- సునీత, ఎంపీడీఓ, తలమడుగు



ప్రస్తుతం ఆయా పంచాయతీలల్లో ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టుల వివరాలను ఉన్నతాధికారులకు విన్నవించాం. చాలా గ్రామాల్లో అదనపు బాధ్యతలతో కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మాట వాస్తవమే. ప్రభుత్వమే దృష్టిసారించి ఖాళీ పోస్టుల భర్తీ చేపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవడానికి అవకాశం ఉంటుంది.

అభివృద్ధి పనులకు భూమి పూజ

బోథ్: బోథ్ మండల కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్ భూమి పూజ చేశారు. రూ.5 లక్షలతో నిర్మించబోయే నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి, రూ.2 లక్షలతో నిర్మించబోయే రజక సంఘ భవన ప్రహారి గోడ పనులకు ఆయన భూమి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగుల లక్ష్మి, తెరాస మండల అధ్యక్షుడు రుక్మన్‌సింగ్, సంఘం నాయకులు నర్సయ్య, ఎస్‌వి.వెంకటరమణ, ఎడన్న, లచ్చన్న, ఎమ్.నరేష్, నాయకులు మల్లేష్, వై.లింగారెడ్డి, ఆడెపు శ్రీనివాస్, రామాయి సదానందం, నారాయణరెడ్డి, సత్యనారాయణ, రమణాగౌడ్, దేవన్న, మహిముద్, పాల్గొన్నారు.

కరంజి-టిలో శుద్ధజల కేంద్రం ప్రారంభం

భీంపూర్: బాలవికాస స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో కరంజి-టి గ్రామంలో శనివారం శుద్ధజల కేంద్రాన్ని గ్రామ సర్పంచి లక్ష్మికల్యాప్‌యాదవ్ ప్రారంభించారు. రూ.3లకే ఇరవై లీటర్ల శుద్ధ జలం అందించేందుకు ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ నరేందర్ యాదవ్, మాజీ సర్పంచి గుర్ల శివయ్య, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సతీష్, బాలవికాస సంస్థ ప్రతినిధి ప్రసూన రెడ్డి పాల్గొన్నారు.

తాంసి, భీంపూర్‌ను కరవు మండలాలుగా ప్రకటించాలి

తాంసి, భీంపూర్ మండలాల సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం

తాంసి,న్యూస్‌టుడే: తాంసి మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ మంజుల అధ్యక్షతన తాంసి, భీంపూర్ మండలాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో తాంసి, భీంపూర్ మండలాల్లో సరైన వర్షాలు కురియకపోవడం, గులాబీ పురుగు ఉద్ధృతి ఎక్కువై పంట దిగుబడులు రాలేదని, ఈ రెండు మండలాలను ప్రభుత్వం కరవు ప్రాంతాలుగా ప్రకటించాలని సభ్యులు తీర్మానించారు. ఐకేపీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు మండలాల్లో మహిళ స్వయం సహయక సంఘాల సభ్యురాళ్లకు బ్యాంకుల ద్వారా రుణాలు సరిగా అందడం లేదంటూ ఏపీఎం రవీందర్‌పై ఎంపీటీసీ సభ్యులు గంగన్న, గంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం కింద పశువుల పాకలు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకుని నెలలు గడిచిన బిల్లులు రావడం లేదంటూ కప్పర్ల, దనోర, గోట్కురి, పొన్నారి సర్పంచులు నారాయణ, భగువాండ్లు, భోజన్నయాదవ్, శంకర్ ఏపీఓ విజయను నిలదీశారు. త్వరలోనే బిల్లులు వస్తాయని ఎంపీడీవో భూమయ్య నచ్చజెప్పడంతో వారు శాంతించారు. వ్యవసాయ శాఖ ద్వారా తాంసి, భీంపూర్ మండలాలకు రాయితీపై టార్పాలిన్ కవర్లు, స్ప్రింక్లర్ పైపులు, వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయని, రైతుల నుంచి దరఖాస్తులు వచ్చేలా ప్రజాప్రతినిధులు సహకరించాలని ఏఓ రవీందర్ కోరారు. దీన్‌దయాల్ పథకం కింద రూ.125కు విద్యుత్ మీటర్ కోసం నిరుపేదలు దరఖాస్తు చేసుకుని, నెలలు గడిచిన మీటర్లు రావడం లేదని సభ్యులు ఏఈ శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 15 రోజుల్లో మీటర్లు పంపిణీ చేస్తామన్నారు. అడవి పందుల బెడద ఎక్కువై, రైతులు పంటలను నష్టపోతున్నరాని అటవీ శాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని అధికారి ప్రశాంత్‌కు సమస్యలను వివరించారు. మండల పశువైద్యాధికారి గజానన్, పంచాయతీరాజ్ ఏఈ గూలాబ్‌సింగ్, నీటిపారుదల శాఖ ఏఈ సాగర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, ఆరోగ్య శాఖ అధికారులు సుశీల, కమలబాయి వారి వారి శాఖల ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీవో భూమయ్య, తహసీల్దార్ రాంరెడ్డి, ఎంఈఓ చంద్రప్రకాష్, ఏఈ సంతోష్‌రావు, సూపరింటిండెంట్ రవీందర్ పాల్గొన్నారు.



ఏపీఎం రవీందర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు గంగన్న, గంగయ్య

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



మార్కండేయ ఆలయంలో అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శనివారం పట్టణ అయ్యప్ప దీక్షా స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం పట్టణ ప్రధాన వీధుల్లో అయ్యప్ప స్వామి పల్లకి ఊరేగింపును నిర్వహించారు. స్వాములు అయ్యప్ప భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్ పూజకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు, స్వాములకు ఆడెపు కృష్ణస్వామి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నేరడిగొండ, సొనాల, కౌఠ'బి' గ్రామాల స్వాములతో పాటు, భక్తులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలోని హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష స్వాములు శనివారం పెద్ద ఎత్తున శబరిమల దర్శనానికి తరలివెళ్లారు. వారు అయ్యప్ప సన్నిధానంలో గురుస్వామి గుమ్మడి భీంరెడ్డి, అల్లూరి సురెందర్‌రెడ్డి, పాట్కూరి శ్రీనివాస్‌రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడు కట్టుకున్నారు. అనంతరం మహాబిక్షలో పాల్గొని శరణుఘోషలతో మణికంఠ స్వామిని దర్శించుకుని కేరళకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప భక్తులు, దీక్ష స్వాములు భారీగా చేరుకుని చేసి శబరిమల యాత్ర స్వాములకు స్వామి పాదం చేశారు.



అయ్యప్ప సన్నిధానంలో శబరికి వెళుతూ ఇరుముడులు కట్టుకుంటున్న గురుస్వాములు



ఖానాపూర్

నేడు జిల్లా పీఆర్టీయూ సమావేశం

పెంబి(ఖానాపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాలులో ఆదివారం పీఆర్టీయూ జిల్లా సర్వసభ్య సమావేశం ఉంటుందని పెంబి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.రాజన్న, సీ.విజేందర్‌లు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని కోరారు.

టీమాస్ గ్రామకమిటీ కార్యవర్గం ఎన్నిక

జన్నారం, న్యూస్‌టుడే: తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) దేవునిగూడెం గ్రామకమిటీ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సంఘం మండల నాయకులు బుచ్చయ్య, పోతు శంకర్, లింగన్నల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామకమిటీ గౌరవ అధ్యక్షుడిగా బి.కిషన్, అధ్యక్షుడిగా లకావత్ సర్వర్ నాయక్, ఉపాధ్యక్షునిగా జక్కుల లచ్చన్న, దేవయ్య, సంయుక్త కార్యదర్శులుగా మల్లయ్య, పోషంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జడ్పీటీసీ సభ్యుడు జగ్‌జీవన్ అన్నారు. శనివారం రాయితీపై మంజూరైన స్ప్రింక్లర్‌లను నర్సాపూర్, పులిమడుగు రైతులకు పంపిణీచేసిన ఆయన రైతులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు కావాల్సిన అన్ని రకాల పనిముట్లు, సదుపాయాలు కల్పిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి శేషనారాయణ, మాజీ ఎంపీపీ రాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి శివాజి తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖానాపూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. రూ.5450 క్వింటాల్‌కు మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తోందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోనే ప్రథమంగా ఖానాపూర్ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే రేఖానాయక్ చొరవతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సక్కారాం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల శోభారాణి, సర్పంచి నేరెల్ల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు తాల్లపల్లి సునిత, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాథోడ్ రామునాయక్, కడార్ల గంగనర్సయ్య, బక్కశెట్టి లక్ష్మణ్, భీమానాయక్, కావలి సంతోష్, అశోక్‌రావు, నసీర్, జి.రాజేందర్‌గౌడ్, జన్నారపు శంకర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్, పీఏసీఎస్ ముఖ్యకార్యనిర్వహణాధికారి భూమి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

విద్యార్థులకు దోమతెరల పంపిణీ

పెంబి(ఖానాపూర్ గ్రామీణం): పెంబి మండలకేంద్రంతో పాటు మందపల్లి గ్రామంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో శనివారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ పాల్గొన్నారు. మందపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రేఖానాయక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తెరాస పార్టీలో చేరారు. పెంబి మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో తెరాసలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల శోభారాణి, జడ్పీటీసీ సభ్యురాలు తాల్లపల్లి సునిత, తెరాస పెంబి మండల నాయకులు పుప్పాల శంకర్, కున్సోత్ రమేష్, ఆరె రాజేందర్, భూంరెడ్డి, ఎల్లయ్య, అశ్వక్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకే గాలికుంటు టీకాలు

ఇంద్రవెల్లి: చలికాలంలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ముందస్తుగా టీకాలు అందచేస్తున్నామని మండల పశువైద్యాధికారి మహేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని అందుతండాలోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు అందచేసి పశువుల సంరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె వెంట పశు వైద్య సిబ్బంది విలాస్ తదితరులు పాల్గొన్నారు.



మందపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ రమేష్ రాథోడ్

ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

జన్నారం, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో భక్తులు శనివారం 108సార్లు హనుమాన్ చాలీసాను పారాయణం చేశారు. గత 108వారాలుగా(ప్రతి మంగళ, శనివారాలు) ఒక్కో భక్తుని ఇంటివద్ద పారాయణం చేసి అనంతరం ఆలయం వద్ద ఉదయం ఆరునుంచి మధ్యాహ్నం 12గంటలవరకు నిర్విరామంగా హనుమాన్ చాలీసా పఠనంచేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అర్చకులు మోహనయ్య, కాకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హనుమాన్ భక్తులు కస్తూరి నాగేష్, వీరమల్ల గోపాల్‌రావు, పూదరి నర్సయ్య, అడ్డగూరి భూమన్న, వెంకటేశం, భీమాగౌడ్, నారాయణ, సత్తయ్య, ప్రతాప్‌సింగ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ

పెంబి(ఖానాపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సల్లా రామేశ్వర్‌రెడ్డి, నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, అమంద శ్రీనివాస్, అనిల్, రవీందర్, రాజలింగు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖానాపూర్

బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

దస్తురాబాద్(కడెం): మండల బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ వర్మ, కార్యనిర్వాహక అధ్యక్షుడు మరికంటి జీవన్, గంగాధర్ షిండే, భూసాని గంగాధర్‌ల సమక్షంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హక్కుల కోసం ఐక్యంగా బీసీలు ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. సంఘం మండల అధ్యక్షునిగా చుంచు వెంకన్న, ప్రధానకార్యదర్శిగా దీటి సత్తయ్య, సహ అధ్యక్షునిగా హన్మాగౌడ్, ఉపాధ్యక్షులుగా చిలుకయ్య, సురేందర్, రమేష్, సంయుక్త కార్యదర్శులుగా భూమేష్, మహేష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కిష్టయ్య, మల్లేష్, అధికార ప్రతినిధులుగా గంగన్న, రవి, నాగన్న, రాజేందర్, కోశాధికారిగా గంగాధరి సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా రాజన్న, జిల్లా కార్యదర్శిగా దొనకంటి స్వామి, సభ్యులుగా భూమన్న, సత్తన్న, తిరుపతి, పోషన్న, శేఖర్‌లను ఎన్నుకున్నారు.

గ్రామసందర్శన కమిటీల పనితీరు భేష్

జన్నారం, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లాలో గ్రామ సందర్శన కమిటీల పనితీరు సత్ఫలితాలనిస్తోంది. గతనెల 26న మండలంలోని కొలాంగూడకు చెందిన సిడాం భీంరావును కలప స్మగ్లర్లు కొట్టి గాయపరిచిన విషయం తెలిసిందే. దీంతో మరో సామాజిక వర్గానికి చెందిన వారే భీంరావుపై దాడి చేసినట్లుగా భావించిన ఆయన సామాజిక వర్గానికి చెందిన కొంతమంది యువకులు మరోసామాజిక వర్గానికి చెందిన ఇళ్లమీద దాడిచేసి స్వల్పంగా ఆస్తులకు నష్టం కలిగించారు. గతనెల 27నుంచే మండలంలోని పలుగూడేలు, తండాల్లో భారీగా పోలీసులను మొహరించారు. అనంతరం రామగుండం పోలీస్ కమీషనర్ విక్రంజిత్ దుగ్గల్ కొలాంగూడ గ్రామాన్ని సందర్శించి అక్కడి గిరిజనులతో మాట్లాడి సమస్య సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారు. అదేనెల 28న జన్నారం ఠాణా ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్‌తో కలిసి రెండు సామాజిక వర్గాలనుద్దేశించి ఒక చక్కని సందేశాన్నిచ్చారు. జిల్లాలోని నాలుగు సమస్యాత్మక మండలాలైన జన్నారం, దండేపల్లి, కాసిపేట, తాండూరు మండలాల్లో గ్రామసందర్శన కమిటీలను ఏర్పాటుచేశారు. అప్పటినుంచి ఈకమిటీలన్ని ఆయా గూడేలు తండాలను సందర్శించి అక్కడి ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. శాంతియుతంగా ఉండాలని, అవగాహన కల్పించడమే కాకుండా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు విద్య, వైద్యం, విద్యుత్తు ఏసమస్య ఉన్నా అక్కడి ప్రజలద్వార తెలుసుకుని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. జన్నారం మండలంలో కొనసాగుతున్న కమిటి లక్షెటిపేట సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్సైలు ప్రతాప్, రమేష్, మరో ఇద్దరు ఏఎస్సైలు 30మంది కానిస్టేబుళ్లతో కలిసి గ్రామాలను సదంర్శిస్తున్నారు.


గ్రామసందర్శన కమిటీ సభ్యులు

గ్రామసభలో పలు సమస్యలపై చర్చ

జన్నారం, న్యూస్‌టుడే: మండలంలోని దేవునిగూడ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి గవ్వల లక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభలో పలు సమస్యలపై చర్చించారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని, మురుగుకాల్వల్లో పూడిక తీయాలని, బావుల్లో క్లోరినేషన్ చేయించాలని, చేతి పంపులవద్ద ప్లాట్‌ఫాంలు నిర్మించాలని వందశాతం ఇంటిపన్ను చెల్లింపు, మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల వంటి పలు అంశాలపై చర్చ జరిపారు. కార్యక్రమంలో కార్యదర్శి విద్యాలత, గ్రామపెద్దలు బాపురెడ్డి, బానయ్య, చిన్నరాజం, తిరుపతి రెడ్డి, కొమురం రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.